నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
1 జనవరి
2024
పేజీలు 8
# అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

## ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

### మాజీ హోం మంత్రి, ఎమ్మెల్యే సుచరిత



గుంటూరు, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి ఇంటా ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని మాజీ హోం మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత ఆకాంక్షించారు. 2024 నూతన సంవత్సరం సందర్భంగా తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల ప్రజలకు, వైఎస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు, జడ్పీటీసీలకు, ఎంపిటిసిలకు, సర్పంచ్‌లకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. నూతన ఏడాదిలో కూడా ముఖ్యమంత్రి జగన్ మరింత సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి నూతన సంవత్సరంలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు అండగా నిలిచి అఖండ మెజార్టీతో తిరిగి సీఎం చేసేందుకు సిద్ధంగా వున్నారని అన్నారు. కులమతాలకు, వర్గాలకు, పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలనే కృతనిశ్చయంతో పని చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి 2024 నూతన ఏడాదిలో జరిగే ఎన్నికల్లో ప్రజలు సహాయ సహకారాలు అందిస్తారని ఆకాంక్షించారు.

# ప్రతిక్షణం ఆనందభరితం

### 2023కు గుడ్ బై.. 2024కు స్వాగతం

### విష్ యు హ్యాపీ న్యూ ఇయర్

### సంబరాలు మిన్నంటే వేళ.. నింగి, నేల కాంతుల హేల

నవీన ఆశలతో... నూతన ఆశయాలతో... వినూత్న ఆరంభాలతో... సరికొత్తఆలోచనలతో... గతంలో మిగిల్చిన జ్ఞాపకాలతో... సంతోషాలను నింపిన క్షణాలతో... మరో మజిలీని స్వాగతిస్తూ... మీ కలలు సాకారం కావాలని ఆకాంక్షిస్తూ... నూతన సంవత్సర శుభాకాంక్షలు... న్యూ ఇయర్ జనవరి 1నే ఎందుకు జరుపుకుంటారో తెలుసుకుందాం.

నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో

పాత సంవత్సరం చేదు, తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొత్త ఆశలతో నూతన సంవత్సరం 2024 లోకి అడుగుపెడుతున్నాము. ఈ ఏడాదిలో మీకు ప్రతిక్షణం ఆనంద భరితం కావాలి. ఉప్పొంగిన ఉత్తేజంతో, అవధులు లేని ఉత్సాహంతో నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా చేసుకుందాం. ఈ ఏడాది ప్రతిక్షణం ప్రతి ఒక్కరికి మధురంగా నిలవాలని కోరుకుంటూ 2024 న్యూ ఇయర్‌కి స్వాగతం పలుకుతున్నాం.




నూతన సంవత్సర ఆగమనానికి ప్రజలు ఆనందోత్సాలతో సన్నాహాలు చేసుకుంటున్నారు. చాలా మంది పాత జ్ఞాపకాలను వదిలేసి కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనలతో శుభారంభం చేయాలని కోరుకుంటారు. కొత్త సంవత్సరాన్ని జనవరి 1న మాత్రమే ఎందుకు జరుపుకుంటారో తెలుసుకోవాలి. ఇంతకుముందు జనవరి 1న నూతన సంవత్సరాన్ని జరుపుకోలేదనే విషయం తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. జనవరి 1న కొత్త సంవత్సరాన్ని జరుపుకోవడం 1582 అక్టోబర్ 15న

2లో...



## డొక్కా.. కింకర్తవ్యం?

### వ్యాఖ్యల వెనుక మర్మమేంటి

నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో

మాజీ మంత్రి వైకాపా ఎమ్మెల్సీ, గుంటూరు జిల్లా వైకాపా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి, దళితుల్లో సీనియర్ నేత డొక్కా మాణిక్యవరప్రసాద్

2లో...

యన్.ఆర్.ఐ. అకాడమీ ఆఫ్ సైన్సెస్
చినకాకాని - 522 508, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా.
ఫోన్స్: 08645-230101, 102, వెబ్‌సైట్: www.nrias.net
గత 20 సం॥గా వైద్యవిద్య మరియు ఆరోగ్య సంరక్షణలో అగ్రగామి
NRI
మెడికల్ కాలేజి
జనరల్ & సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
నర్సింగ్ కాలేజి
ఫిజియోథెరపీ కాలేజి
ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్
ప్రత్యేక సదుపాయాలు
★ రోగులు అన్నివేళలా అనుభవజ్ఞులైన వైద్యులను సంప్రదించవచ్చును.
★ సాధారణవార్డులో ఉచిత బెడ్ సౌకర్యం కలదు.
★ Dr YSR ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా కాన్పులు మరియు అవసరమైనచో తక్కువ ఖర్చుతో ఆపరేషన్లు చేయబడును.
★ అత్యవసరకేసులు అన్నివేళలా చూడబడును.
★ అధునాతనమైన పరికరములతో కూడిన ఇంటెన్సివ్‌కేర్ యూనిట్ సేవలు 24 గంటలు అందుబాటులో కలవు.
★ తక్కువఖర్చుతో 24 గంటలు నాణ్యమైన వైద్యసేవలు చేయబడును.
★ ICU / RICU / SICU / CCU మానిటర్స్ వెంటిలేటర్స్ సౌకర్యం కలదు.
★ Dr YSR ఆరోగ్యశ్రీ, ఆరోగ్యభద్రత, అన్నిరకములు ఆరోగ్యభీమా & గవర్నమెంట్ ఎంప్లాయీస్ రీఇంబర్స్‌మెంట్ సేవలు కలవు.
★ అత్యాధునిక పద్ధతులలో నిష్ణాతులైన వైద్యబృందం ఆధ్వర్యంలో కిడ్నీ మార్పిడి చేయబడును.
★ అత్యాధునిక క్యాన్సర్ చికిత్స ప్రక్రియలు సైతం సాధారణ ప్రజలకు అందుబాటులో కలవు.
★ EHS సేవలు యన్.ఆర్.ఐ. నందు అందుబాటులో కలవు.
సూపర్ స్పెషాలిటీ సేవలు
- కార్డియాలజీ
- కార్డియో థొరాసిక్ సర్జరీ
- న్యూరాలజీ
- న్యూరోసర్జరీ
- జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ
- నెఫ్రాలజీ
- పీడియాట్రిక్ సర్జరీ
- ప్లాస్టిక్ సర్జరీ
- వాస్క్యులర్ సర్జరీ
- మెడికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ
- సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ
- ఎండోక్రైనాలజీ
- యూరాలజీ
- రుమటాలజీ
- మెడికల్ ఆంకాలజీ
- సర్జికల్ ఆంకాలజీ
- రేడియేషన్ ఆంకాలజీ
అంబులెన్స్, ఎమర్జెన్సీ ట్రామా, రేడియాలజీ &
NABL గుర్తింపు పొందిన లేబొరేటరీ సేవలు 24 గంటలు అందుబాటులో





## రౌడీ షీటర్లకు సీఐ హనీష్ కౌన్సిలింగ్

**నందిగామ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని రౌడీ షీటర్లకు సిఐ హనీష్ కౌన్సిలింగ్ ఇచ్చారు.వచ్చే మూడు నెలల్లో ఎలక్షన్స్ జరిగే అవకాశాలు ఉన్నాయి, ప్రతి రౌడీషీటర్ కూడా ఎలాంటి తప్పుడు కార్యక్రమాలు గాని గొడవలు గాని ఏ విధమైనటువంటి చట్ట వ్యతిరేక పనులు చేయకుండా ఉండాలని, ఈరోజు డిసెంబర్ లాస్ట్ కాబట్టి అందరూ తమ తమ ఫ్యామిలీలతో చక్కగా కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని ఎవరు కూడా అర్ధరాత్రి రోడ్లపైన తిరగ వద్దని అందరు కూడా సత్ప్రవర్తన కలిగి ఉండాలని రౌడీ షీటర్ లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ప్రతి ఒక్కరు నూతన సంవత్సరాన్ని తమ తమ ఫ్యామిలీతో చక్కగా గడిపి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై( 1)దుర్గామహేశ్వరరావు, ఎస్సై(2) పండు దొర, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ సమన్ యోజనలో చేనేతను చేర్చండి



**పెదన, మేజర్ న్యూస్ :** చేనేతల సమస్యలు పరిష్కారాలు అనే అంశంపై చేనేతను ప్రధానమంత్రి విశ్వకర్మ సమన్ యోజన పథకంలో చేర్చాలని ఆలిండియా వివర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బందారు ఆనంద ప్రసాద్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి నీ కోరామని తెలిపారు. ఈ మేరకు దగ్గుబాటి పురందేశ్వరి కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బందారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ చేనేతలు సమస్యలు పరిష్కారాలు అనే అంశంపై ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ తయారుచేసిన డాక్యుమెంటును అందించమన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ అపాయింట్మెంట్ కోరుతూ ఆమెను కలిశామని తెలిపారు. దీంతో పురందేశ్వరి చేసిన కొన్ని సూచనల మేరకు చేనేత రంగం సమస్యల ముసాయిద ప్రతులను అందించామన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ డబ్ల్యూ ఎఫ్, ఏపీ ఎన్టీఆర్ జిల్లా బిజెపి ఇంచార్జ్ వాస పల్లపరాజు తదితరులు ఉన్నారు.

## ఘనంగా జనసేన మండల కార్యాలయం ప్రారంభం



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:** రూరల్ మండల జనసేనపార్టీ కార్యాలయాన్ని మండల పరిధి రామవరప్పాడు గ్రామ సెంటర్లో ఆదివారం జనసేన పార్టీ నాయకులు ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రూరల్ మం డల జనసేన పార్టీ అధ్యక్షులు పొదిలి దుర్గారావు మాట్లాడుతూ జనసేన, టిడిపి పార్టీలు కలయి కతో నాయకులు, కార్యకర్తలు మరింత బలంగా పనిచేసి, గన్నవరం నియోజకవర్గంలో ఉమ్మడి జనసేన, టిడిపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ము ఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు రాష్ట్ర అధికార ప్రతినిధి రాయ పాటి అరుణ, ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత, గన్నవరం నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యా ర్లగడ్డ వెంకట్రావు, గన్నవరం నియో జకవర్గం సమన్వ యకర్త చలమలశెట్టి రమేష్, తెలుగుదేశ విజయవాడ రూరల్ మండల జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, గ్రామ నాయ కులు, వీర మహిళలు భారీ ఎత్తున పా ల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో హాజరైన ప్రజాప్రతినిధులకు జనసైనికులకు టిడిపి నాయకుల కు ధన్యవాదాలు తెలిపారు.




# ప్రజల అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ భవనాల నిర్మాణం



## ఎమ్మెల్యే కొడాలి నానితో కలిసి పెదఎరుకపాడులో కమ్యూనిటీ భవనానికి ఎంపీ శంఖుస్థాపన




**గుడివాడ, మేజర్ న్యూస్:** ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్లమెంటు నియోజకవర్గంలోని గ్రామాల్లో పెద్దయెత్తున కమ్యూనిటీ భవనాల నిర్మాణం చేస్తున్నట్టు ఎంపీ బాలశౌరి తెలిపారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ నిధులు రూ. కోటితో గుడివాడ పట్టణంలోని 25వవార్డు పెదఎరుకపాడులోని మున్సిపల్ స్థలంలో నిర్మిస్తున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ భవనానికి ఎమ్మెల్యే కొడాలి నానితో కలిసి ఎంపీ వల్లభనేని బాలశౌరి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. 50 అడుగుల వెడల్పు, 90 అడుగుల నిలువుతో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఈ కమ్యూనిటీ భవనం నిర్మిస్తున్నట్టు ఎంపీ చెప్పారు. కమ్యూనిటీ హాల్ కు స్వర్గీయ అడపా బాబ్జి పేరు పెట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని, ఎంపీ బాలశౌరిని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించడంతో కృతజ్ఞతలు తెలిపి, మున్సిపల్ తీర్మానం కూడా వెంటనే చేసి ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో మండలాల వారీగా కమ్యూనిటీ హాల్స్, ప్రజల అవసరాలకు అనుగుణంగా పది కోట్ల సిఎస్ఆర్ నిధులతో నిర్మాణాలు చేపడుతున్నామని ఎంపీ చెప్పారు. బాపులపాడు మండలంలో వంగవీటి మోహనరంగా పేరుతో రూ. 50 లక్షలతో ఒకటి, అవనిగడ్డ నియోజకవర్గంలోని ఎదురుమొండి గ్రామంలో రూ.65లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎంవి నారాయణరెడ్డి, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు అడపా జగదీష్, తోట శివాజీ, అడపా బాబ్జి కుమార్తె సాయి శ్రావణి, పెద ఎరుకపాడు వాసులు గద్దం కృష్ణా, ఆర్కే, పందిళ్ళ మల్లి, వైసిపి నాయకులు అడబాల అప్పారావు, వడ్లని సుధా కర్, గొల్ల సోమేశ్వరరావు, అలంకార్ శేఖర్, వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మలిరెడ్డి రవి, వెంకట్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, మున్సిపల్ అధికారులు, పెద ఎరుకపాడు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల్లో భారీ వృక్షాలు నరికివేతకు ప్రధమ బహుమతి

**వత్సవాయి డిసెంబర్ 31 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బాడిశ మురళీకృష్ణ వారి నాయకులతో కలిసి రాత్రికి రాత్రే భారీ వృక్షాలను నరికిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల్లో చెట్లు నరికినందుకు పాఠశాలకు మొదటి బహుమతి వరించిందని ఆయన ప్రభుత్వాన్ని ఎద్దేవా చేసారు. పాఠశాలలో శనివారం అర్ధరాత్రి ఎలాంటి అనుమతి లేకుండా పై అధికారుల అనుమతి తీసుకోకుండా ఇటీవల వైసీపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆటల పోటీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎన్నో సంవత్సరాల కాలంగా ఉన్నటువంటి వేప వృక్షాలను నరికివేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గపు పనులు రాష్ట్రంలో మరెన్నో చేస్తున్నాయని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.ప్రకృతిని పరిరక్షించాల్సిన ప్రభుత్వమే వృక్షాలనే తొలగించి అడ్డదారిలో సొమ్ము ను చేసుకుంటుంది అని ఆరోపించారు. పాఠశాలలో ఈ వృక్షాలు ఉండటం వలన ఆహ్లాదకరమైన వాతావరణం సాయంత్రం చదువు కుంటున్నటువంటి పిల్లలకు చెట్ల నీడ క్రింద స్టడీ అవర్స్ నిర్వహించుకోవచ్చన్నారు. కానీ ఆకస్మాత్తుగా రాత్రి కి రాత్రి గుర్తు



తెలియని వ్యక్తులు వచ్చి పెద్ద పెద్ద వృక్షలను నరికివేయడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో వైసీపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలి ఆయన అన్నారు. ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల్లో చెట్లు నరికినందుకు ఈ పాఠశాలకు ప్రధమ బహుమతి వరించడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామకోటేశ్వరరావు,తిరుమలదేవి, శైలజ, నజీర్, జానీ, మాణిక్యాలరావు, మీరా,గంగిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెదఎరుకపాడులో అడపా బాబ్జి మున్సిపల్ పార్క్ ప్రారంభం





**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ 25వ వార్డు పెద ఎరుకపాడులో రూ. 15 లక్షలతో పునర్నిర్మించిన పురపాలక పార్కుకు స్వర్గీయ అడపా వెంకటరమణ (బాబ్జి) మున్సిపల్ పార్కుగా నామకరణం చేశారు. ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నానితో కలిసి బాబ్జి కుమార్తె సాయి శ్రావణి మున్సిపల్ పార్కును ఆదివారం ప్రారంభించారు. అనంతరం బాబ్జి చిత్రపటానికి నివాళులర్పించిన ఎంపీ పార్కు శిలాఫలకం ఆవిష్కరించగా, ఎమ్మెల్యే నాని రీడింగ్ రూమ్ను ప్రారంభించారు. తొలుత ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నానిలకు ఎరుకపాడు వాసులు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీ వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మిత్రుడు అడపా బాబ్జి పేరు మీద మున్సిపల్ నిధులతో ఈ పార్కును అన్నికాల సౌకర్యాలతో అభివృద్ధిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. పార్కులో డిజిటల్ లైబ్రరీని కూడా ఏర్పాటుచేసి, యోగా శిక్షణకు కోచ్ ను కూడా నియమిస్తామన్నారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ మంచితనంతో రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సోదరుడు అడపా బాబ్జి భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన పేరు నిలిచి ఉండే కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మండలి హనుమంతరావు, పాలేటి చంటి, ఎంవి నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అడపా జగదీష్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ తోట శివాజీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, ఎరుకపాడు నివాసితులు పందిళ్ళ మల్లి, గద్దం కృష్ణ, ఆర్కె, ప్రముఖ వ్యాపారవేత్త కీర్తి కుమార్ జీవావత్, అలంకార్ శేఖర్, పార్టీ నాయకులు ఏలేటి విలియం జోషి, పెదఎరుకపాడు యూత్, పెద్ద సంఖ్యలో బాబ్జి అభిమానులు, బాబ్జి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







# ప్రతిక్షణం ఆనందభరితం

**మొదటి పేజీ తరువాయి** ప్రారంభమైంది. దీనికిముందు ప్రజలు మార్చి 25న అలాగే కొన్నిసార్లు డిసెంబర్ 25న కొత్త సంవత్సరాన్ని జరుపుకునేవారు. రోమ్ కింగ్ నుమా పాంపిలస్ రోమన్ క్యాలెండర్‌ను మార్చారు, ఆ తర్వాత జనవరిని సంవత్సరంలో మొదటి నెలగా పరిగణించారు. పూర్వం మార్చిని సంవత్సరంలో మొదటి నెలగా పిలిచేవారు. దీని వెనుక ఉన్న కథ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం...

మార్చికి మార్స్ గ్రహం పేరు పెట్టారు. రోమ్‌లోని ప్రజలు మార్స్‌ను యుద్ధ దేవతగా భావిస్తారు. మొదటి క్యాలెండర్ సృష్టించిన దాంట్లో కేవలం 10 నెలలతో మాత్రమే సృష్టించారు. దింతో సంవత్సరంలో 310 రోజులు, 8 రోజులు ఒక వారంగా పరిగణించేవారు.

రోమన్ పాలకుడు జూలియస్ సీజర్ ఈ క్యాలెండర్‌ను మార్చాడని చెబుతారు. జనవరి 1న కొత్త సంవత్సరాన్ని ప్రారంభించిన జూలియస్ సీజర్ క్యాలెండర్‌ను మార్చిన తర్వాత సంవత్సరం 12 నెలలకు పొడిగించారు. జూలియస్ సీజర్ ఖగోళ శాస్త్రవేత్తలతో సమావేశమయ్యాక భూమి సూర్యుని చుట్టూ 365 రోజుల ఆరు గంటలలో తిరుగుతుందని కనుగొనబడింది. దీని దృష్ట్యా జూలియన్ క్యాలెండర్‌లో సంవత్సరాన్ని 365 రోజులకు సవరించారు.

పోప్ గ్రెగొరీ 1582 సంవత్సరంలో లీపు సంవత్సరాల గురించి జూలియన్ క్యాలెండర్‌లో పొరపాటును కనుగొన్నాడు. ఆ కాలపు ప్రముఖ మత గురువు సెయింట్ బీడ్ ఒక సంవత్సరంలో 365 రోజుల 5 గంటల 46 సెకన్లు ఉంటాయని చెప్పాడు. దీని తరువాత రోమన్ క్యాలెండర్ మార్చబడింది ఇంకా కొత్త క్యాలెండర్ సృష్టించబడింది. అప్పటి నుండి కొత్త సంవత్సరం జనవరి 1 నుండి జరుపుకోవడం ప్రారంభమైంది

### ఒక సంవత్సరం సంస్కృతి ముగింపు

నూతన సంవత్సర రోజు, సంస్కృతి ఒక సంవత్సరం ముగింపు . తరువాత మరుసటి సంవత్సర ప్రారంభ రోజు జరుపుకునే ఒక వేడుక. జనవరి 1న నూతన సంవత్సరం జరుపుకుంటాం న్యూ ఇయర్ గా డేగా ప్రపంచం అంతటా సంబరాలు జరుపుకుంటారు.అన్ని



నూతన సంవత్సర వేడుకల మన సంస్కృతికి అద్దం పడతాయి. వార్షిక క్యాలెండర్లు.

### పాత సంవత్సరానికి...

క్రీస్తుపూర్వం 45వ సంవత్సరంలో జూలియస్ సీజర్ జూలియన్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్యాలెండర్‌ను సూర్యుని చుట్టూ భూమి తిరగడానికి పట్టే సమయం ఆధారంగా రూపొందించాడు. క్యాలెండర్‌ను ప్రవేశపెట్టేప్పుడు సంవత్సరాన్ని మొదలు పెట్టే రోజును సీజర్ ఎంచుకోవాల్సి వచ్చింది. రోమన్లకు జనవరి నెల ప్రముఖమైనది. ఈ దేవత జనస్ పేరిట ఏర్పడిన నెల అది. రోమన్లు ఆరాధించే జనస్‌కు రెండు తలలు. ప్రారంభాల దేవత అని కూడా అంటారు. అందుకే రోమన్లు జనవరి నెలను ఎంచుకున్నారు.అయితే 5వ శతాబ్ధంలో రోమన్ల సామ్రాజ్యం పతనమై ఆ తరువాత క్రైస్తవం అధికారం చెలాయించింది. అప్పట్లో జనవరి 1వ తేదీ అన్యమత సంప్రదాయంగా చూసేవాళ్లు. చాలా క్రైస్తవ దేశాలు కొత్త సంవత్సరాది మార్చి 25వ తేదీకావాలని కోరుకున్నాయి. కానీ పోప్ 13వ గ్రెగొరీ 16వ శతాబ్ధంలో గ్రెగోరియన్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టారు. క్రైస్తవ దేశాల్లో కూడా కొత్త సంవత్సర దినోత్సవాన్ని జనవరి 1వ తేదీగా పునరుద్ధరించారు. అయితే క్యాథలిక్ చర్చిలతో సంబంధం లేని ప్రొటెస్టెంట్ వర్గానికి చెందిన ఇంగ్లండ్ మాత్రం 1752వ సంవత్సరం వరకూ కొత్త సంవత్సర దినోత్సవాన్ని మార్చి 25నే జరుపుకొంటూ వచ్చింది.అయితే, 1752లో దేశ పార్లమెంటు ఒక చట్టం తీసుకువచ్చి, యూరప్‌తో పాటుగా ఇంగ్లండ్ కూడా కొత్తసంవత్సరాన్ని జనవరి 1వ తేదీన ఒప్పుకునేటట్లు చేసింది. ప్రస్తుతం ప్రపంచంలో చాలా దేశాలు గ్రెగోరియన్ క్యాలెండర్‌నే ఉపయోగిస్తున్నాయి.అందుకే ప్రతి ఏటా డిసెంబరు 31వతేది రాత్రినుంచి ఈ సంబరాలు మొదలు అవుతాయి. ఆ రోజున స్నేహితులు, బంధువులు అందరూ కలుసుకుని విందు వినోదాలు, ఆటపాటలతో కాలం గడుపుతారు.రాత్రి 12 గంటలకు ఒకరికొకరు నూతన సంవత్సర శుభా కాంక్షలు చెప్పుకుంటారు

### జనవరి 1 వెనకున్న కథ!

ప్రపంచానికి జనవరి 1వ తేదీనే నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. మన తెలుగు ప్రజలు మార్చి/ఏప్రిల్ నెలలో వచ్చే ఉగాదిని నూతన సంవత్సరంగా భావిస్తారు. అలాగే నేపాల్‌లో దీపావళి వేడుకల్లో నాలుగో రోజు అయిన 'మా పూజ'ను నేపాలీ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సరం తొలిరోజుగా జరుపుకొంటారు. చైనా, కొరియా దేశాలు ఫిబ్రవరిలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొంటాయి. ఇలా చాలా దేశాలు వారి దేశీయ సంప్రదాయం ప్రకారం ఇతర నెలల్లో, తేదీల్లో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహిస్తాయి. అయినా, అన్ని దేశాల్లో జనవరి 1వ తేదీనే కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతారు. ఎందుకలా? ఈ రోజునే నూతన సంవత్సర వేడుకలు ఎందుకు? తెలుసుకుందాం పదండి..

### మొదట్లో జనవరి నెలే లేదు..

నూతన సంవత్సరం జరుపుకోవడం కొత్తేమీ కాదు. క్రీస్తుపూర్వం 2000 సంవత్సరాలు అంటే.. 4వేల సంవత్సరాల కిందటి నుంచే నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించడంమొదలుపెట్టారు. నిజానికి ప్రపంచమంతా ఏటా మార్చి నెలలో వసంత కాలం ప్రారంభమైన నాటి నుంచే కొత్త ఏడాదిగా పరిగణించేవారు. అయితే, అదే సమయంలో రోమ్ సామ్రాజ్యం పది నెలలతో కూడినరోమ్ క్యాలెండర్‌ను రూపొందించింది. ఈక్యాలెండర్‌లో తొలినెల మార్చిగా ఉండటంతో మార్చి1ని నూతన సంవత్సరంగా జరుపుకోవడం మొదలుపెట్టారు

### జనవరి 1న నూతన సంవత్సరం

కాల క్రమంలో రోమ్ ప్రజలు జనవరి 1ని నూతన సంవత్సరం తొలిరోజుగా గుర్తించడం మొదలుపెట్టారు. తొలిసారి క్రీ.పూ 153లో నూతన సంవత్సరం వేడుకలు జనవరి 1న జరిగాయి. అయినా నూతన ఏడాదిని ఎప్పుడు ప్రారభించాలన్న ప్రశ్నతో పాటు సూర్యచంద్రుల గమనంతో అప్పటి క్యాలెండర్ తేదీలు సరితూగకపోవడంతో వాటి లెక్కలు సరిచేసి క్రీ.పూ 46లో జూలియస్ సీజర్.. జూలియన్ క్యాలెండర్‌ను అమల్లోకి తీసుకొచ్చారు. జనవరి అనే పేరు జానస్ అనే రోమ్ దేవుడి పేరు మీదుగా వచ్చింది. అందుకే జనవరి 1వ తేదీని నూతన సంవత్సరం తొలి రోజుగా జూలియస్ అధికారికంగా ప్రకటించారు.

### డిసెంబర్ 25కు మార్పు

క్రీస్తుశకం వచ్చాక యూరప్‌లో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. యూరప్‌లో క్రైస్తవ ప్రభావం పెరగడంతో 567లో అప్పటి దేశ పాలకులు జనవరి 1ని నూతన సంవత్సరంగా తొలగించి క్రీస్తు పుట్టిన డిసెంబర్ 25 నుంచి కొత్త ఏడాది ప్రారంభమయ్యేలా మార్పులు చేశారు.

### మళ్లీ జనవరి 1కి..

జూలియన్క్యాలెండర్‌లోనూ పలు లోపాలను గుర్తించిన పోప్ గ్రెగొరీ-XIII వాటికి స్వల్ప మార్పులు చేస్తూ 1582లో గ్రెగొరియన్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టారు. ఆయన రూపొందించిన క్యాలెండర్ ఆమోదయోగ్యంగా ఉండటంతో ప్రపంచ దేశాలన్నీ దానికి అలవాటుపడి జనవరి 1న నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవడం ప్రారంభించాయి. అయితే, బ్రిటన్ మొదట్లోగ్రెగొరియన్ క్యాలెండర్‌ను అనుసరించడానికి ఇష్టపడలేదు. అందుకే జనవరి 1 కాకుండా.. మార్చి 1న కొత్త ఏడాది వేడుకలు జరుపుకునేది. కాలక్రమంలో ప్రపంచ దేశాలు, బ్రిటన్ మధ్య తేదీల్లో తేడాలు రావడం, వాణిజ్యపరంగా ఇబ్బందులు మొదలు కావడంతో 1752లో బ్రిటన్ సామ్రాజ్యం కూడా గ్రెగొరియన్ క్యాలెండర్‌ను అమలు చేసి జనవరి 1న నూతన సంవత్సరం వేడుకలు జరుపుకొంది. ఇదీ జనవరి 1 వెనకున్న కథ..!

---

# డొక్కా.. కింకర్తవ్యం?

**మొదటి పేజీ తరువాయి** శనివారం తాడికొండలో వైకాపా సామాజిక బస్సుయాత్ర సభలో తీవ్ర ఆవేదనతో వ్యాఖ్యలు చేశారు. ఒక విధంగా గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా ఉన్న నాకే ఇలాంటి పరిస్థితి వస్తే ఏంటి అన్న విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయంటున్నారు. మంత్రిగా పనిచేసి, సీనియర్ నేతగా గతంలో కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు పొందిన డొక్కా తెదేపాలోనూ, వైసీపీలోనూ చేరినప్పుడు వెంటనే ఆయనకు ఎమ్మెల్సీ పదవులు దక్కటం విశేషం. దీంతో డొక్కా శనివారం చేసిన వ్యాఖ్యల వెనుక మర్మమేమిటో తెలియక వివిధ పార్టీల్లో జోరుగా చర్చ సాగుతోంది.

ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి, దళితుల్లో సీనియర్ నేత డొక్కా మాణిక్యవరప్రసాద్ శనివారం తాడికొండలో వైకాపా సామాజిక బస్సుయాత్ర సభలో తీవ్ర ఆవేదనతో చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. వైకాపాలో మూడేళ్లుగా ఉంటూ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ఆయన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసే అవకాశం కల్పించాలని చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీలో కలకలం రేపాయి. సామాజిక సాధికార యాత్రలోనే దళిత నేత డొక్కా మాణిక్యవరప్రసాద్ తాను సీఎంను కలిసే అవకాశం కల్పించాలని పార్టీ పెద్దలను వేడుకోవడం పార్టీలోని వెనుకబడిన వర్గాల పరిస్థితికి నిదర్శనమని ఆ పార్టీలో చర్చ మొదలైంది. కాంగ్రెస్, తెదేపాలో కీలక పదవులు, సముచిత గౌరవం పొందిన సీనియర్ నేతకే ఇలాంటి పరిస్థితి ఎదురైందన్న భావన వ్యక్తమవుతోంది. గుంటూరు జిల్లా వైకాపా అధ్యక్షుడిగా ఉన్న డొక్కాకు ఎక్కడా సీటు కేటాయించకపోవడం, రాజకీయంగా భవిష్యత్తుకు భరోసా లభించకపోవడంపైనా ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.

కాంగ్రెస్‌లో మంత్రి పదవులు అనుభవించిన డొక్కా రాష్ట్ర విభజన తర్వాత ఆపార్టీని వీడి తెదేపాలో చేరారు. అప్పటి నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు ఆశీస్సులతో తెదేపాలోకి వచ్చిన ఆయనకు అనతికాలంలోనే ఆ పార్టీ అత్యంత ప్రాధాన్యమిచ్చింది. పార్టీలోకి వచ్చీరాగానే ఎమ్మెల్సీ చేసింది. గత సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా తరఫున ప్రత్తిపాడు అభ్యర్థిత్వం దక్కించుకున్న ఆయన ఆ ఎన్నికల్లో ఓడిపోయినా తెదేపా ఎమ్మెల్సీగా కొనసాగారు. మూడు రాజధానుల బిల్లు సమయంలో అనూహ్యంగా వైకాపా వైపు చేరారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వైకాపా తరఫున ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ నుంచి తెదేపాలోకి తెదేపా నుంచి వైకాపాలో తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న డొక్కా చివరకు ఆ పార్టీ తీరుపైన అసంతృప్తితో ఉన్నారనడానికి శనివారం బస్సు యాత్ర సభలో చేసిన వ్యాఖ్యలే నిదర్శనం.

తనతో సంప్రదించకుండానే తాడికొండ ఇన్‌ఛార్జిగా నియమించడం, అర్ధంతరంగా బాధ్యతల నుంచి తప్పించడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వైకాపా జిల్లా అధ్యక్ష బాధ్యతల్లో ఉన్న డొక్కా అనేక సందర్భాల్లో అధిష్ఠానం నిర్వహించే సమీక్షలకు హాజరవుతున్నారు. ఆ సమయంలో ఏరోజు ఈస్థాయిలో ఆవేదన చెందలేదు. ఇప్పటికిప్పుడు తాను సీఎంను కలిసే పరిస్థితి లేదని తనను ఆయన వద్దకు తీసుకెళ్లాలని పార్టీ నాయకులను కోరడం చర్చనీయాంశమవుతోంది. ఒకప్పుడు మంత్రిగా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌లో కీలకపాత్ర పోషించిన డొక్కాకు ఇప్పుడు ఎక్కడా సీటు దక్కే అవకాశాలు లేకుండా పోవడం గమనార్హం. ఇప్పటికే తెదేపా, వైకాపాలో పనిచేసిన ఆయన ఇప్పటికిప్పుడు ఏదైనా రాజకీయంగా నిర్ణయం తీసుకుంటారా? అన్నది వేచిచూడాల్సిందే. ఇందులో భాగంగానే ఆయన వ్యాఖ్యలు చేశారా? తన అసంతృప్తిని బహిరంగంగానే వెళ్లగక్కారా? అన్న చర్చ జరుగుతోంది.

## నారా లోకేష్ సహకారంతో చిరు వ్యాపారులకు ఆర్థిక సహాయం




దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల, మండలంలోని తుమ్మపూడి గ్రామంలోన కు చెందిన ఇద్దరు చిరు వ్యాపారులకు రెండు తోపుడు బండ్లు యువతకు క్రికెట్ క్రీడా పరికరాలను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదివారం అందజేశారు .ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ జలాలుద్దీన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, పార్టీ నాయకులు నర్రా శ్రీనివాసరావు ,వాసిరెడ్డి లక్ష్మీదేవి ,కొమర వీర ప్రసాద్ షేక్ ఖాదర్ భాష ,రహమాన్ ఇస్మాయిల్, తోటకూర సాంబరావు ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేయర్



గుంటూరు, మేజర్ న్యూస్ : నగర ప్రజలకు గుంటూరు మేయర్ కావటి శివనాగ మనో హర్ నాయుడు ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం ప్రజలం దరికి అన్ని శుభాలు జరగాలని, ప్రతి ఒక్క రూ సుఖ శాంతులతో ఉండాలని, కొత్త సంవత్సరంలో కొత్త ఆశలు కొత్త అవకాశాలు సరికొత్త ఆనందాలతో మీ జీవితం నిండిపోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రజలందరూ పండుగ వేడుకలు కుటుంబ సభ్యులందరితో కలిసి ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలకు చోటిద్దాం : గల్లా జయదేవ్




గుంటూరు జిల్లా నేటి దిన పత్రిక సూర్య బ్యూరో : తెలుగుదేశం పార్టీ గుం టూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ 2024 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలకు చోటివ్వాలని, సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలని సూచించారు. మన ప్రగతిని సమీక్షిం చుకునే సమయమని, లక్ష్య సాధనకు పునరంకితం కావాలని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని, ఆనందకరమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ప్రణాళికతో ముందుకు సాగాలని, ఏర్పరుచుకున్న లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి చేరుకునేలా శ్రమించాలని సూచించారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు నగర ప్రజలకు 2024 నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు. తెలిపారు

## ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



గుంటూరు వైద్యం మేజర్ న్యూస్ : గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024లో ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ఆసుపత్రి అభివృద్ధి పథంలో కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు. 2023 లో జరిగిన సంఘటనలు మర్చిపోయి వచ్చే కాలానికి స్వాగతం పలుకు తున్నట్లు ఆయన చెప్పారు.

# గుంటూరులో శిల్పారామం ప్రారంభం ఎప్పుడు? : రావిపాటి సాయి కృష్ణ



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరులో శిల్పారామం ప్రారంభానికి నోచుకుందని రూ. 4.56 కోట్ల వ్యయంతో 90శాతం పనులు పూర్తిచేసి అప్పగిస్తే పదిశాతం పనులు ఇంతవరకు పూర్తి చేయలేదని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ ఆదివారం విమర్శించారు పనులు ఎన్నికలకు ముందు. గత ప్రభుత్వం పూర్తి చేస్తే వైకాపా తాము కట్టించినట్లు ప్రజలను నమ్మబలుకుతున్నారని రావిపాటి సాయి కృష్ణ ఆగ్రహించారు. 2023 సంవత్సరంలో తెలుగుయువత విభాగం చేసిన పోరాటాల వల్ల జరిగిన మేలు కదలికల పైన చేస్తున్న సమీక్షలతో భాగంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ఇన్నర్ రింగ్ రోడ్డులోని శిల్పారామం వద్ద సెల్ఫీ కార్యక్రమం నిర్వహించి గతంలో తెలుగుదేశం పార్టీ , తెలుగుయువత చేసిన పోరాట ఫలితంగానే శిల్పారామం ప్రారంభానికి నోచుకోవటం ఆత్మసంతృప్తిని కలుగజేసిందని అన్నారు. ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ 4.56 కోట్ల వ్యయంతో 90శాతం పనులు పూర్తిచేసి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం వైకాపా చేతుల్లో పెడితే మిగిలిన పదిశాతం పనులు పూర్తి చేయటానికి ఈ ప్రభుత్వానికి నాలుగున్నరేళ్ల కాలం పట్టింది అంటే నాలుగున్నరేళ్ల శిల్పారామాన్ని పాడు పెట్టి ఎన్నికలకు ఆరు నెలల ముందు ప్రారంభం చేయటంలో ఆంతర్యం ప్రజలకు వైకాపా కష్టపడి కట్టించి ఇచ్చినట్లు చూపుతూ నమ్మబలికే ప్రయత్నం తప్ప వేరొకటి కాదు అన్నారు. గతంలో గుంటూరు జిల్లా తెలుగుయువత అనేకసార్లు శిల్పారామం ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పోరాటం చేసింది అంతే గాక " భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర లో భాగంగా గతంలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధిని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎలా నిర్లక్ష్యం చేసిందో టిడిపి ముఖ్యనేతలతో కూడిన బృందం వచ్చి పరిశీలించిందని గుర్తు చేసా రు. తెలుగుదేశం తెలుగుయువత పోరాట ఫలితం గానే ఈరోజు గుంటూరు ప్రజలకి శిల్పారామం అందుబాటులోకి వచ్చిందని 2023 సంవత్సర రివ్యూలో భాగంగా చూపేం దుకే ఈరోజు ఇక్కడకు వచ్చామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా తెలుగుయువత ఉపా ధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్, తెలుగుయువత టిడిపి నేతలు చెరుకు పల్లి నాగరాజు, కొల్లా నాగుల్, తెలుగు యువత నాయకులు శొంఠినేని అనిల్, శేషాద్రి సాంబశివరావు, పొత్తూరి వెంక టేశ్వరావు, ఉపేంద్ర, కుమార్ బాబు, నవీన్, రాజేష్ తధితరులు పాల్గున్నారు.

# కార్యవర్గ సమావేశం..లోకేష్ పాదయాత్ర దిగ్విజయం



గుంటూరు వైద్యం మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ గని గారి అధ్యక్షతన ఈరోజు చంద్రమౌళి నగర్ ఏడవ లైనులో లాల్ వజీర్ కార్యాలయంలో కార్యవర్గం సమావేశం నిర్వహించారు గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ కార్యవర్గ సమావేశం షేక్ అబ్దుల్ గని గారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసినందుకు లోకేష్ గ అభినందించుచూ తీర్మానం చేయడం జరిగింది. గుంటూరు పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాలలో రాబోయే ఎన్నికల లో ముస్లింల పాత్ర పై కార్యవర్గ సమావేశంలో చర్చించడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో ముస్లింలకు ఎక్కువ శాతం సీట్లు ఇవ్వవలసిందిగా చంద్రబాబు గారిని కోరుచూ తీర్మానం చేయడం జరిగింది. గుం టూరు పార్లమెంట్ పరిధిలో మైనార్టీ ఓట్ బ్యాంకు 3,30,000 ఓటు బ్యాంకు ఉంది. గుంటూరు పార్లమెంటు సీటు ముస్లింలకు కేటా యించాలని సభ్యులు ఏకగ్రీవం గా తీర్మానించారు. ప్రతి ఒక్క ముస్లిం కార్యకర్త మైనార్టీ ఓటు బ్యాంకు ని మెజార్టీ ఓటు బ్యాంకు తెలుగుదేశం వైపు మళ్లించడానికి భవిష్యత్తు గ్యారంటీ ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఇస్తు న్న సంక్షేమ కార్యక్రమాలు తెలియపరుస్తూ రాబో యే కాలంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీలు ఇప్పు దున్న ప్రభుత్వం అమలు చేయని పథకాలు చాలా పథకాలను తెలుగుదేశం పార్టీ అమలు చేస్తుందని ముస్లింలు ఆర్థికంగా సామాజికంగా బలమైన శక్తికి ఎదగడానికి తెలుగు దేశం పార్టీ తోడ్పడుతుందని ప్రతి కుటుంబానికి చేరవేయాలని వ్యాఖ్యానిం చారు.. ఈ సమావేశంలో గుంటూరు పార్లమెంట్ మైనార్టీ కార్యవర్గ సభ్యులు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ లాల్ వజీర్,షేక్ చిన్న బాజీ, షేక్ బాజీ మాస్టర్, మహమ్మద్ మోసిన్, షేక్ కాలేషా, షేక్ జాన్ సైదా, షేక్ ఫారుక్ అహ్మద్,షేక్ జిలాని, షేక్ మహమ్మద్ భాష, మహమ్మద్ రఫీ, షేక్ మస్తా న్ వలీ, షేక్ సిలార్, షేఖాదుర్ భాష, %ూ. వీ. బీ%. ఇలాహి, షేక్ ఖాదర్ వలీ, షేక్ జానీ తదిత రులు పాల్గొన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు పాల్గొ నడం జరిగింది.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైసిపి సీనియర్ నేత సందీప్



తుళ్లూరు మేజర్ న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరం - 2024ని పురస్కరించుకుని ప్రజలందరికీ తాడికొండ నియోజకవర్గ వైసిపి నేత శృంగారపాటి సందీప్ శుభాకాంక్షలు తెలిపారు. 2024 ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం తుళ్లూరు లో విలేకరులతో మాట్లాడుతూ ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన అభిలాషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని.. ఎల్లవేళలా అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగాలని.. దేశానికి ఆదర్శంగా నిలుస్తూ రాష్ట్రంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగాలన్నారు.

# ఉద్యోగుల ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



పొన్నూరు మేజర్ న్యూస్ : సమగ్ర శిక్ష గుంటూరు జిల్లా అన్ని విభాగాల ఉద్యోగుల డిమాండ్స్ సమగ్ర శిక్ష గుంటూరు జిల్లా నందు విదులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల ఉద్యోగుల డిమాండ్స్ ను పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవించుకునట జరిగినది. ఈ సందర్భములో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో ఉన్నటువంటి ఉన్నతాధికారు లకు మరియు ప్రభుత్వ పెద్దలకు తమరి ద్వారా మా యొక్క ఈ దిగువ డిమాండులను పరిష్కరించాలని వారు కోరారు. .సమగ్ర శిక్ష లోని అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు .సమగ్ర శిక్ష లోని ప్రతీ ఉద్యోగికి హెచ్ ఆర్ పాలసీ అమలు పరచాలని,సుప్రీం కోర్టు తీర్పు ప్రకారము సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ అందరిని ఫుల్ టైం ఉద్యోగులుఒకేషనల్ టీచర్స్ గాపరిగణించాలని వారు డిమాండ్ చేశారు.సమగ్ర శిక్ష లోని అన్ని విభాగాల ఉద్యోగులకు వేతనంతో కూడిన మెడికల్ లీవులు మరియు మహిళా ఉద్యోగినులకు చైల్డ్ కేర్ లీవ్స్ మంజూరు చేయాలని వారు కోరారు.కారుణ్య నియామకాలు చేపట్టి మరణించిన ఉద్యోగుల కుటుంబాలను ఆదు కోవాలని వారు విన్నవించుకున్నారు గ్రాట్యూటీ మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 20 లక్షలు అమలు చేయాలన్నారు.

# నారా లోకేష్ ఆర్థిక సహకారంతో ఆధునాతన రాట్నాలు పంపిణీ



మంగళగిరి మేజర్ న్యూస్: చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మహిళలకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేనేతకు చేయూత పేరుతో అధునాతన నూలువడికే రాట్నాలను ఉచితంగా అందజేస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అన్నారు. చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా ఆరో విడతలో 10,11 21, 22, 27, వార్డులకు చెందిన 100 మంది చేనేత మహిళలకు శుక్రవారం మంగళగిరి పట్టణం రత్నాల చెరువులోని శ్రీ భావ నాఋషి స్వామి వారి గుడి వద్ద పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు రాట్నాలు పంపిణీ చేశారు. రాట్నాలు అందుకున్న మహిళలు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో టీడీపీ-జనసేన పొత్తుతో నారా లోకేష్ భారీ మేజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం నారా లోకేష్ 27 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, అధికారంలోకి రాగానే వీటితో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తారని చెప్పారు. ఒక విజన్‌తో మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని నారా లోకేష్ ప్రణాళికలు రూపొందించు కున్నట్లు తెలిపారు. చేనేతలను జగన్‌మోహన్ రెడ్డి మోసం చేస్తున్నాడని ఆరోపిం చారు. జగన్ అసమర్థత వల్ల 60 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నా రన్నారు. టీడీపీ పాలనలో అమలుచేసిన చేనేత పథకాలను సీఎం జగన్ నిలిపివేశారన్నారు. చంద్రన్న హయాంలో నూలు, రంగులపై సబ్సిడీ, చేనేత సహాయ నిధి, పొదుపు నిధి, రంగుల కోసం రూ.25 కోట్లు, మూలధనం కింద రూ. 30 కోట్లు, మర మగ్గాలకు 50 శాతం రాయితీ కోసం రూ.80 కోట్లుఖర్చు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గా రావు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తి కొండ ధనుంజయరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావు, రాష్ట్ర కృష్ణబ లిజ సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు, రాష్ట్ర పద్మాశాలి సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్ తిరువీధుల బాపనయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మ రావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, గుంటూరు పార్లమెంట్ పద్మశాలి సాధికార కమిటీ సభ్యులు వంగర పెద లక్ష్మయ్య, జంజనం వెంకట సుబ్బారావు, గుంటూరు పార్లమెంట్ సగర సాధికార సమితి అధ్యక్షులు పందేటి తిరుపతయ్య, పట్టణ బీసీ అధ్యక్షులు వాకా మాధవరావు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభానీ, గోసాల రాఘవ, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, సంకా బాలాజీ గుప్త, చిలకా వెంకటేశ్వరరావు, విన్నకోట శ్రీనివాసరావు, షేక్ హూస్సేన్(కొత్తపేట), వంగర రమేష్, బలభద్ర రమేష్, జోన్నాదుల బాలకృష్ణ, ఒడిశా నరేష్, దివి లక్ష్మి, సింహాద్రి బేబిరాణి, ఒడిశా సురేష్, దామర్ల చంద్రం, తోకల బాలాజీ, గంటా దుర్గాప్రసాద్, బొడ్డు వెంకటేశ్వర్లు, ఇమంది చిన్ని కృష్ణ, బిట్రా నాగరాజు, అందె వీరాస్వామి, కొల్లి శ్రీను, బూదాటి శ్రీను, వంగర హనుమాన్, తుమ్మా మోహన్ రంగా, హనుమాల శివన్నారాయణ, అవ్వారు సుబ్బారావు, దివి పిచ్చియ్య, పాల్గొన్నారు.




# పొన్నూరులో ఘనంగా కడప అమీన్ పీర్ మాలిక్ జన్మదిన వేడుకలు



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలో ఆదివారం ఇదరాఏ అమీని యా కౌన్సిల్ సభ్యులు కడప అమీన్ పీర్ దర్గా సద్గురువులు హాజరత్ అమీన్ పీర్ మాలిక్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ జన్మదినం వేడు కలలో ముఖ్య అతిథిగా పొన్నూరు మున్సిపల్ కమిషనర్ నయూం అహ్మద్ పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ నయూం అహ్మద్ మాట్లాడుతూ భారతదేశంలోని ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలలో కడప అమీన్ పీర్ దర్గా ఎంతో ప్రాముఖ్యమైనదని కోరిన కోర్కెలను భక్తులకు కడప దర్గా ద్వారా నెరవేర్చటం అల్లా సంకల్పం అని అన్నారు. అనంతరం నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, గోతాల స్వామి ఆశ్రమంలో అనాథలకు పండ్లు, రొట్టె లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ఫిరోజ్, తో పాటు అర్బన్ ఎస్ఐ హాసీమ్, పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు తోట రాంబాబు, కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ ప్రొప్రైటర్ ఖదీర్, ఇదరాఏ అమీనీయ కౌన్సిల్ సభ్యులు మునీర్ భాష, పలువురు పాల్గొన్నారు.



## బొకేలు వొద్దు.. నోట్ పుస్తకాలు, పెన్నులు తీసుకురండి

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అధికారులు, ఉద్యోగులు, ఆత్మీయులు, సన్నిహితులు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలకు బదులు నోట్ పుస్తకాలు, పెన్నులు వంటివి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదివారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నోట్ పుస్తకాలు, పెన్నులు వంటి చిరుకానుకలు పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడతాయని.. పుష్పాలు, పండ్లు ఒక్క రోజుతోనే నిరుపయోగమవుతాయని.. ఒక పుస్తకం పేద విద్యార్థుల జీవితంలో విద్యా వెలుగులు నింపుతుందని.. అలాంటి గొప్ప కార్యక్రమంలో మీరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. మీరిచ్చే పెన్నులు, పుస్తకాలు పేద విద్యార్థులకు అందించడం జరుగుతుందని.. వారి కృతజ్ఞతలు, ఆశీస్సులు మీపై ఎప్పటికీ ఉంటాయని పేర్కొన్నారు.

## మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో పోస్టులకు 10లోగా దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ–ఐసీపీఎస్, శిశుగృహ, బాలసదన్లో కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్/పార్ట్ టైం పద్ధతిపై పని చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పోస్టుల భర్తీకి సంబంధించి 2023, నవంబర్ 7న ఇచ్చిన నోటిఫికేషన్ లో వయసుకు సంబంధించి మార్పులు చేసినట్టు తెలిపారు. 18 నుంచి 42 ఏళ్లలోపు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదు ఏళ్ళు, వికలాంగులకు 10 ఏళ్ళు సడలింపు ఉంటుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా స్థానిక అభ్యర్థులు ntr.ap.gov.in నుండి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తుకు గజిటెడ్ అధికారి అటెస్ట్ చేసిన ధ్రువీకరణ పత్రాలను జతచేసి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి వారి కార్యాలయము, డోర్ నెం. 6–93, కార్మెల్ చర్చి ఎదురు రోడ్, కానూరు, విజయవాడ కార్యాలయంలో జనవరి 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని తెలిపారు.

## వైసీపీ యూత్ అధ్యక్షునిగా వద్దే సురేంద్రనాథ్ చౌదరి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మైలవరం మండల శాఖ అధ్యక్షునిగా మర్రుమల్లి గ్రామానికి చెందిన వద్దే సురేంద్రనాథ్ చౌదరి (నాని) ఇటీవల నూతనంగా నియమితులయ్యారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ని వద్దే సురేంద్రనాథ్ చౌదరి ఆదివారం ఐతవరం గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఈ పదవిని అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు నానికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## హల్ చల్ చేసిన త్రాసు పాము



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం వద్ద భారీ త్రాసు పాము హల్ చల్ చేసింది. డిగ్రీ కళాశాల ప్రాంగణం వెనుక భాగంలో ఉన్న ఇటుకల గుట్ట నుండి గోధుమ రంగు త్రాసు ఎల్.ఐ.సి బజార్లోని పశువుల వైద్యులు లక్ష్మీనారాయణ ప్రాంగణంలోనికి వెలుతుండగా ఆయన చంపబోగా పడగలు ఎత్తి బుస కొట్టడంతో భయపడి యానాదులను తీసుకురాగా పామును చంపడంతో ఆ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గతంలో విద్యార్థులు సైతం భయపెట్టడం జరిగింది.

# వయసు ఎంతైనా ఆటల బాటతో ఆరోగ్యకర జీవితం





## క్రీడారంగంలో మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ (మా) సేవలు ప్రశంసనీయం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఆటలను జీవన శైలిలో భాగంగా చేసి.. ప్రజలకు ఆరోగ్యకర జీవితాన్ని అందించాలనే ఉద్దేశంతో సేవలు అందిస్తున్న మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ (మా) సేవలు ప్రశంసనీయమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఆదివారం ఉమ్మడి కృష్ణాజిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ (మా) ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం, అసోసియేషన్ హాల్లో జరిగిన మాస్టర్ అథ్లెట్ల సన్మాన కార్యక్రమానికి కలెక్టర్ ఎస్.డిల్లీరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని.. ఈ సమయంలో ఇటీవల తిరుపతిలో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ ఈవెంట్లో 79 పతకాలు సాధించిన 34 మందిని సత్కరించే కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. పతకాలు సాధించిన వారిలో 70 ఏళ్లకు పైబడిన వారు కూడా ఉండటం చాలా ఆనందకరమని.. వీరు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వచ్చే ఫిబ్రవరి 13–17 వరకు పుణెలో జరగనున్న జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లోనూ మా అసోసియేషన్ సభ్యులు పతకాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. క్రీడలను రోజువారి జీవితంలో భాగంగా చేసుకొని శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చనే గొప్ప సందేశాన్ని సమాజానికి ఇస్తున్న మా అసోసియేషన్కు జిల్లా అధికార యంత్రాంగం నుంచి సహాయ సహకారాలు ఉంటాయని కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బి.మెహర్ బాబు, మా ప్రెసిడెంట్ కె.గంగాధరరావు, కార్యదర్శి జీవీ ప్రసాదరావు, ట్రెజరర్ ఎస్.లక్ష్మీబాలగంగాధరరావు, సభ్యులు టి.భాస్కరరావు, మా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో రాణించి దివిసీమ ఖ్యాతిని ఇమడింపచేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** థైక్వాండోలో జాతీయ స్థాయిలో రాణించి దివిసీమ ఖ్యాతిని దేశ నలుమూలలా వ్యాపింప చేయాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం మండలి తన కార్యాలయంలో థైక్వాండో పోటీలలో స్వర్ణ పతకాలను సాధించిన విద్యార్థులను సత్కరించి మాట్లాడారు. డిసెంబర్ నెల 29,30 తేదిలలో విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి థైక్వాండో పోటీలలో చల్లపల్లి పవన్ థైక్వాండో కోచింగ్ సెంటర్ విద్యార్థులు మార్గాని తనయ్ బాలాజీ, హరిగళ్ళ కార్తికేయ, హేమరాజు లు పతకాలు సాధించగా వారిని అభినందించి కోచ్ పవన్ను దుసాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ నెల 19,20,21 తేదిలలో రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు అర్హత సాధించగా జాతీయ స్థాయిలో కూడా రాణించి దివిసీమ ఖ్యాతిని దేశ నలుమూలలా విస్తరింపచేయాలని మండలి కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంగా వైయస్ఆర్ భీమా ఉపయోగపడుతుందని యువనాయకుడు వికాస్ అన్నారు. గత నెల 27న మండల పరిధిలోని పులిగడ్డ గ్రామం పల్లిపాలెంకు చెందిన సింగోతు శివ పాములు లారీ యాక్సిడెంట్లో మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులకు వైయస్ఆర్ భీమా తరపున వచ్చే 5లక్షలలో తక్షణ సాయంగా 10 వేల రూపాయల నగదును శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తనయుడు సింహాద్రి వికాస్ నామిని అయిన సింగోతు రక్షితకు ఆదివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎం.పి.పి పులిగడ్డ పిచ్చేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగ జాయింట్ సెక్రటరి గాజుల జయగోపాల్, సచివాల యకన్వీనర్ చెన్ను వాసు, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, పులిగడ్డ గ్రామస్థులు బాబురావు, అంజి, బాల సుబ్రహ్మణ్యం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం, పేద వర్గాల సంక్షేమమే లక్ష్యం



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** రైతు సంక్షేమం, పేద వర్గాల సంక్షేమం కోసమే పని చేస్తున్నామని కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ తాతినేని పద్మావతి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం కేడీసీసీ బ్యాంక్ సమావేశ మందిరంలో ఛైర్ పర్సన్ తాతినేని పద్మావతి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంక్ పురోభివృద్ధిని వివరించారు. సీఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి సహాయ సహకారాలతో కేడీసీసీ బ్యాంక్ 10వేల కోట్ల టర్నోవర్ దాటిందని ఛైర్ పర్సన్ తాతినేని పద్మావతి తెలియజేశారు. ఈ సమావేశంలో సీఈఓ శ్యామ్ మనోహార్ బాబు, బ్యాంక్ డైరెక్టర్లు గడిదేసి పేద వెంకయ్య, పడమట సుజాత పాల్గొన్నారు.

## నంది అవార్డు గ్రహీత అమ్మి రెడ్డి రజనీకి ప్రశంసలు



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కన్వీనర్, ఉమ్మడి కృష్ణాజిల్లా దివ్యంగుల సంక్షేమ అధ్యక్షురాలు అమ్మిరెడ్డి రజినికి తెలంగాణ రాష్ట్రంలోని ఇందిరా ఫౌండేషన్ వారు ఈమె అందించిన సేవలకు గుర్తింపుగా నంది అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిజియోథెరపీ అవసరమైన దివ్యాంగులు, పక్షవాత రోగులకు విశాఖపట్నంలోని రాణి చంద్ర మతి దేవి ఆసుపత్రిలోని డాక్టర్లు పేదవారికి ఉచితంగా ఫిజియోథెరపీ అందజేస్తామని అవసరమైన వారు గాంధీనగర్లోని ఆఫీసులో సంప్రదిస్తే వారికి తగిన చికిత్స అందించ బడుతుందని రజిని అన్నారు. ఈ సందర్భంగా అడ్వకేట్స్ విజయ, అయ్యప్పలు రజిని ని దుశ్యాలువాతో సత్కరించి అభినందించారు.

## జనవరి 4న మచిలీపట్నంలో మినీ జాబ్ మేళా

**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను జనవరి4న , గురువారం ఉదయం 10 గంటలకు, మచిలీపట్నంలోని బైపాస్రోడ్లో గల కృష్ణవేణి ఐ.టి.ఐ కళాశాల లో "మినీ జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సీపాన శ్రీనివాసరావు లు సంయుక్తంగా తెలియజేశారు. ఈ మినీ జాబ్ మేళాలో "జియో టెలికాం" కంపెనీలో గల వివిధ ఉద్యోగాలకు సంబంధించి ఇంట ర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగాలకు 18 నుండి 22 సం.ల మధ్య వయస్సు కలిగి ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తిచేసిన యువకులు సదరు ఇంటర్వ్యూలకు తమ బయోడేటా, సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ కార్డ్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు 12,000/– నుండి 17,500ల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని, జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగ పరచుకోవాలని APSSDC సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సీపాన శ్రీనివాసరావు కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా skilluniverse.apssdc.in వెబ్సైట్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 99664 89796లో సంప్రదించగలరు.

# డివిజన్లో చెత్తను స్వయంగా శుభ్రం చేసిన కార్పొరేటర్




కృష్ణలంక, మేజర్ న్యూస్ : "ఇల్లు కాలి ఒకడు ఏడుస్తుంటే దాంట్లోవంకాయ ఉడికిందా లేదా అని అడిగాడంట ఒకడు" అట్లా ఉంటది ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ వ్యవహారమని 17వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి అన్నారు. ఆదివారం తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్, కాబోయే ఎమ్మెల్యే దేవినేని అవినాష్ ఆదేశానుసారం స్థానిక 17వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి డివిజన్లో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయినందున అందరూ కలిసి శుభ్రం చేశారు. గత కొన్ని రోజులుగా పారిశుధ్య కార్మికుల సమ్మెలో పాల్గొనడం వల్ల ఈ పరిస్థితితలెత్తింది. ఈ కార్యక్రమంలో కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాత్రమే పాల్గొని విజయవంతంగా పూర్తి చేసినట్లు కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి తెలిపారు.

## పాత్రికేయులు ఖాజాను జనసేన ఇంచార్జి రమాదేవి పరామర్శ



నందిగామ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్: పట్టణంలోని నేతాజీ నగర్ లో నేటి దినపత్రిక సూర్య స్టాఫ్ రిపోర్టర్ ఏం.ఏ. ఖాజా మాతృమూర్తి జమిలున్ గుండెపోటుతో కాలం చేశారని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను నియోజకవర్గ జనసేన ఇంచార్జి తంబళ్లపల్లి రమాదేవి పరామర్శించారు. అనంతరం వారి కి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పార్టీ నియోజవర్గ నాయకులు పూజారి రాజేష్, కార్యదర్శి తెప్పలి కోటేశ్వర రావు, వీర మహిళ కొట్టె వెంకట నరసమ్మ, శ్రీ రామ్, వర్ధన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఓకే ఒక్క ఫోటోకు రెండు జాతీయ స్థాయిలలో ప్రథమ బహుమతి



గన్నవరం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్: ఉత్తర ప్రదేశ్ లోని హోలీ ఉత్సవాలలో తీసిన ఓకే ఒక్క ఫోటోకు రెండు జాతీయ స్థాయిలలో ప్రథమ బహుమతి అందుకున్న కృష్ణాజిల్లా గన్నవరం మండలం దావాజి గూడెం గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ డి.జి.ఎం.ఎన్. సాయి కుమార్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం మణికర్ణిక ఆర్ట్ గేలరీ సంస్థ నిర్వహించిన జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీలో జాతీయ స్థాయి గోల్డ్ మెడల్,సర్టిఫికెట్ ను పొందాడు.ఈ సందర్భంగా సాయి శనివారం జిల్లా కేంద్రమైన మచిలీపట్నం జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంలో కలెక్టర్ రాజబాబు చేతుల మీదుగా గోల్డ్ మెడల్, సర్టిఫికేట్ నుఅందుకున్నాడు. కలెక్టర్ రాజబాబు సాయి తీసిన ఫోటో ఆల్బమ్, ప్రొఫైల్ ఫోటో ఫైల్ ను నిశితంగా పరిశీలించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి ఉత్తమ అవార్డులను,పతకాలను పొందాలని సాయికి అస్సీ స్సులు అందించారు. తన వృత్తిలో మరింత రాణించాలని కలెక్టర్ అభిలాష ను వ్యక్తం చేశారు. తొలుత సాయి కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ లో ప్రసిద్ధి చెందిన ఇంద్రకీలాద్రి పై కొలువై ఉన్న కనకదుర్గమ్మ దసరా ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఫోటోగ్రఫీ పోటీలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఫోటో గ్రాఫర్ అవార్డు పొందిన తెప్పోత్సవం ఫోటోను కలెక్టర్ కు బహుమతి గా అందించాడు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చందమామ బాబు, ఎ పి.యు. డబ్ల్యూజే సభ్యత్వ నమోదు కమిటీ జిల్లా కన్వీనర్ సి.హెచ్.రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు ధనియాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు విద్యావంతులైతేనే సమాజం అభివృద్ధి



మచిలీపట్నం, మేజర్ న్యూస్ : బాలికలు ఉన్నత విద్యావంతులైతేనే సమాజం అభివృద్ధి చెందుతుందని మాజీ ఎంపీ, హిందూ కళాశాలల అనుబంధ సంస్థల అభివృద్ధి కమిటీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు అన్నారు. ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పరాశపేట లో నిర్వహిస్తున్న ఉచిత బాలికల హాస్టల్ లో పలు సేవా కార్యక్రమాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు హాజరయ్యారు. హాస్టల్ విద్యార్థులకు నిత్యవసర వస్తువులను బచ్చుల బోసు బాబు, మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు, వేణు కుమార్ లు అందించారు. జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి, శంకరరావు సబ్బులు అందజేశారు. పేద విద్యార్థులకు కావలసిన పరీక్ష ఫీజు పదివేల రూపాయలు స్టార్ కళాశాల కరస్పాండెంట్ శ్రీరామ్ అందజేశారు. సమస్త అధ్యక్షుడు కే సాయి కృష్ణ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేద బాలికలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. మచిలీపట్నం న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు, లంకి శెట్టి బాలాజీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తన ఆదాయంలో కొంత సొమ్ము బాలికలు విద్యావంతులు అయ్యేందుకు సాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్, శ్రీవాణి, డాక్టర్ బృందావనం శ్రీనివాసచార్యులు, పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అనుపమ, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్, ఉల్లి రంగారావు, డైరెక్టర్, ముదిగొండ శాస్త్రి, పద్మావతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, తలసిల దామోదర్, న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, కే రాజేంద్రప్రసాద్, కాపవరపు చంద్రశేఖర్ తదితరులు మాట్లాడారు, ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త, ప్రవాస ఆంధ్రుడు, దిట్టకవి వెంకటేశ్వరరావు ను ఘనంగా సత్కరించారు.

## మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు సహాయం



గుడివాడ, మేజర్న్యూస్ : కరోనా సమయంలో విధులు నిర్వహిస్తూ మరణించిన ముగ్గురు కార్మికుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 50వేల చొప్పున టిడిపి ఇన్చార్జ్ వెనిగండ్ల రాము లక్షన్నర నగదును ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు. సమాన పనికి సమాన వేతనం కోసం మున్సిపల్ కార్మికులు గుడివాడ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. దీక్షా శిబిరం వద్దికే టీడీపీ నాయకులతో కలిసి వెనిగండ్ల రాము వెళ్లి నగదు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు రాముకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, పంద్రాజు సాంబయ్య, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## నవరత్నాలతో నవ మోసాలు

అవనిగడ్డ మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి నవరత్నాలతో నవమోసాలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆదివారం అన్నారు. 85 శాతం హామీలకు నోచుకోని హామీల పుస్తకాన్ని వెంకట్రామ్ ఆవిష్కరించి మాట్లాడారు. పాదయాత్ర సమయంలో ఎన్నికల మానిఫెస్టోలో జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీలలో 85 శాతం వరకు అమలుకు నోచుకోలేదని, నవరత్నాలు కాస్తా నవమోసాలుగా మారాయన్నారు. పాదయాత్రలో 730 హామీలు ఇవ్వగా వాటిలో అమలు అయ్యేది మాత్రం 21 హామీలేనన్నారు. 88 హామీలు పాక్షికంగా అమలు కాగా 621 హామీలు అమలుకే నోచుకోలేదని ఫలితంగా నేడు సామాన్యుల దగ్గర నుండి ప్రభుత్వం ఉద్యోగస్థుల వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు, ధర్నాలు చేస్తున్న జగన్మోహన్రెడ్డి పట్టించుకోకుండా తిరుగుతున్నారన్నారు. విద్యుత్ ఛార్జీలు, మద్యం ధరలు, వ్యవసాయ మోటర్లకు మీటరు బిగించడం, ఒటిఎస్ వసూలు, ఇసుక ధరలు, పేదల మెడలకు ఉరి తాడు బిగించడం, నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం, ఉద్యోగులకు పిఆర్సి పెంచకపోవడం, చెత్తపన్ను, ఆస్తి పన్ను పెంచడం, ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ ల సబ్ ప్లాన్ నిధులను మళ్లించడం వంటి నవమోసాలకు పాల్పడి రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశాడని, రానున్న ఎన్నికల్లో అధికార వైసిపికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, ఆది, పులిగడ్డ రాంమోహన్రావుల తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిమెంటు బల్లలు వితరణ





అవనిగడ్డ మేజర్ న్యూస్ : తోట చక్రపాణి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సిమెంటు బల్లలను వితరణ చేశారు. ఆదివారం శ్రీ రామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు తన తండ్రి చక్రపాణి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులతో 20 వేల రూపాయల విలువ గల 5 సిమెంటు బల్లలను అవనిగడ్డ గ్రామంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, తోట శ్యామ్ కృష్ణ, సాయి ధీరజ్, యలవర్తి నాంచారయ్య, న్యాయవాది దామెర్ల నాగరాజు, మోపిదేవి కోటేశ్వరరావు, బచ్చు ఆదినారాయణ, కర్రా ఆదిశేషు, షేక్ ఫరీద్, బొంతు ప్రకాష్, కొసూరు అవినాష్, రేపల్లె అంకినీడు, కమ్మిలి సాయి భార్గవ, మండలి సాయి లతో పాటు కందుల పవన్, సనకా బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకలు ఇళ్లవద్దే సంతోషంతో జరుపుకోవాలి : గ్రామీణ సీఐ ఏసు బాబు



గుడివాడ, మేజర్ న్యూస్: గుడివాడ రూరల్ సర్కిల్ పరిధిలోని గుడివాడ తాలూకా, నందివాడ, గుడ్లవల్లేరు మండల ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను తమ కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే జరుపుకోవాలని గుడివాడ రూరల్ సర్కిల్ సీఐ కె.ఏసుబాబు సూచించారు. నిబంధనలకు అతిక్రమించి ఎవరైనా మద్యం సేవించి రోడ్లపై అర్ధరాత్రి అల్లర్లు సృష్టించినా, తాగి ద్విచక్ర వాహనాలు నడిపినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలను నడిపి ప్రమాదాలు తెచ్చుకోవద్దని, నూతన సంవత్సరం మొదటి రోజు ఎవరి ఇంటా విషాదంగా మారకూడదని ఆశిస్తున్నట్టు చెప్పారు. పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించిన వారిపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.








## గుంటూరు నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు తూర్పు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో గుంటూరు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో అనేక రకాలుగా కష్టనష్టాలు సుఖసంతోషాలు అన్నిటిని మరిచి పోయి రాబోయే సంవత్సరకాలం మనందరికి కూడా మంచి జరగాలని రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని రాష్ట్ర ప్రజల సంకల్పం చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని మనస్ఫూర్తిగా ప్రతి ఒక్కరు కూడా కోరుకోవాలని, చంద్రబాబు నాయుడు గారికి అలాగే గుంటూరు తూర్పు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నన్ను ప్రతి ఒక్కరు కూడా ఆదరించి రాబోయేటువంటి 2024 సార్వత్రిక ఎన్నికల్లో మీరందరూ కూడా నాకు అండగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నాను. తెలుగుదేశం పార్టీ విజయం కోసం మనందరం కూడా 2024 సంవత్సరంలో కలిసికట్టుగా పనిచేయాలి, ఈ సంవత్సరం ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను, గుంటూరు నగర ప్రజలందరికి హృదయపూర్వక నూతన సంవత















# మన అభివృద్ధి మన సంక్షేమం మన చేతులోనే ఉంది



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నూతన ఆంగ్ల సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో వెలుగొందాలని, మన అభివృద్ధి మన సంక్షేమం మన చేతులోనే ఉందని ప్రజలందరూ గుర్తెరగాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం మండలి తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఓటునే వజ్రాయుధంగా చేసుకుని రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను కాపాడుకోవడం నూతన సంవత్సరం లక్ష్యం కావాలన్నారు. రాజ్యాంగం మనకు ప్రసాదించిన వాక్ స్వాతంత్ర్యాన్ని, సమావేశ స్వాతంత్ర్యాన్ని కోల్పోయిన పరిస్థితులు మన రాష్ట్రంలో ఉన్నాయని, ప్రజల పక్షాన మాట్లాడితే గృహ నిర్బంధాలు చేయడం, కేసులు పెట్టడం, సమావేశాలపై ఆంక్షలు పెట్టడం జరిగిందని మండలి అన్నారు. ప్రజా సమస్యలపై ఆందోళన చేయడానికి ప్రజాస్వామ్యంలో పౌరులకు పూర్తి హక్కు ఉంటుందని, ఎటువంటి విధ్వంసాలు పాల్పడకుండా గాంధేయ పద్ధతిలో నిరసన తెలిపితే నిర్బంధాలతో నోరు నొక్కేటటువంటి ప్రభుత్వాన్ని చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సహజ వనరులు అయిన మట్టి, ఇసుక దోపిడీ ద్వారా కోట్లు గటించిన వారికి అతివృష్టి, అనావృష్టి వలన కష్టాలు పాలైన రైతాంగానికి అండగా నిలువని వారికి, పెరిగిపోతున్న ధరలతో నిత్యవసర వస్తువులు కొనలేక సతమతమవుతున్న ప్రజానికానికి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేయని ఎటు చూసిన అవినీతి, అధికార దుర్వినియోగం అస్రిత పక్షపాతంలో పనిచేస్తున్న పాలకులను ఓటు హక్కు ద్వారా పారద్రోలాలని కోరారు. నూతన సంవత్సరం జరగబోయే ఎన్నికలు నియంత పాలనకు చరమగీతం పాడి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా మన అభివృద్ధి, సంక్షేమం సాధించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య నాయకులు, మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్‌రావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాజశేఖర్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ అరుణ్ పరామర్శ



**నందిగామ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్:** ఏలూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నందిగామ పట్టణంలోని 7 వ వార్డుకు చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజవాడ రాజశేఖర్ తండ్రి బెజవాడ వసంతరావు (డీ.ఏ) చింతలపూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఏలూరు లోని మార్చురికి తరలించారు. శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతిమ సంస్కార కార్యక్రమం నందిగామలో ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కందుల అప్పారావు సేవలు చిరస్మరణీయం



**నందిగామ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్:** మండలం లోని పల్లగిరి శ్రీవిద్య సిబిఎస్సి స్కూల్‌లో ఆదివారం నాడు డాక్టర్ కందుల అప్పారావు ఉద్యోగ విరమణ వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో టిడిపి నాయకులతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందిగామ చుట్టుపక్కల గ్రామాల వారు డాక్టర్ కందుల అప్పారావుని వైద్య సేవలు అందించే దేవుడిగా భావిస్తారు. విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్‌లో నందిగామ, చుట్టుపక్కల గ్రామ ప్రజానీకానికి ఎన్నో వైద్య సేవలకు సహాయ సహకారాలు అందించిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయనకున్న ఎంతో ఓపికతో రోగులు వారు చెప్పుకునే సమస్యలను పూర్తిగా విని ఆ వినడంలోనే రోగి యొక్క సమస్యను సగం పైబడి తగ్గించడంలో సిద్ధహస్తులయ్యారు అన్నారు. ఈ విశ్రాంతి సమయంలో అప్పారావు వారి మనమ సంతానం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ యాప్‌లో యాక్టివ్ గా మెంబర్స్ కు అభినందనలు



**నందిగామ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్:** టిడిపి యాప్‌లో ఆక్టివ్‌గా పనిచేస్తున్న వారికి ఐటీడీపి అధ్వర్యంలో నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభినందనలు తెలిపారు. సౌమ్య చేతుల మీదగా తెలుగు దేశం పార్టీ జెండాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు కొమ్మూరి శేషు, ఐటీడీపి పార్లమెంట్ కార్యదర్శి చిరుమామిళ్ల కృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి భాగవతుల ప్రదీప్, అసీం భాష, శ్రీహరి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జయప్రద పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ



**వత్సవాయి డిసెంబర్ 31 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో లింగాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, చిల్లకల్లు సమితి మాజీ అధ్యక్షులు తొండపు రాధాకృష్ణమూర్తి 9వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసర మైన వారికి కళ్ళజోళ్ళు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ శాసన మండలి సభ్యులు తొండపు దశరథ జనార్దన్, గ్రామ మాజీ సర్పంచ్ తొండపు జగన్మోహనరావు చేతులు మీదగా సుమారుగా 265 కళ్ళజోళ్ళు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దశరద జనార్దన్ మాట్లాడుతూ చూపులేని వారికి చూపును ప్రసాదించడం అనేది గొప్ప దైవకార్యంగా భావిస్తానన్నారు. కళ్ళు లేకుంటే జీవితమే ఒక అంధకారం అని అందుకే జయప్రద పౌండేషన్ స్థాపించి దాని ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన అన్నారు. చూపు లేని వారికి చూపుని ప్రసాదిస్తే వారి జన్మ ధన్యమన్నారు. కళ్ళజోళ్ళు తీసుకున్న ప్రతి ఒక్కరుజయప్రద పౌండేషన్ వారికి ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, జగ్గయ్యపేట మండల అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మల్లెల గాంధీ, వత్సవాయి మండల మాజీ అధ్యక్షులు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, రేపాల మోహనరావు,మల్లెల శివ ప్రసాద్,ఎంపిటిసి వేముల శివ,,టిఎన్టీయసి రాష్ట్ర కార్యదర్శి మాడుగుల సురేష్,పరిటాల యలగొండ స్వామి, అజయ్ ఘోష్, మాడుగుల వెంకటేశ్వర్లు, నాగ,అంభోజి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరులు, రాధాకృష్ణమూర్తి వీరాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొండెక్కిన కోడి ధర




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమ వ్యాప్తంగా చికెన్ ధరలో ఒక్కసారిగా పెరిగాయి. 20 రోజుల క్రితం వరకు కార్తీక మాసం కావడంతో చికెన్‌కు డిమాండ్ తగ్గడంతో కేజి స్కిన్ లెస్ చికెన్ రూ. 82.90లకు అమ్మగా, నూతన సంవత్సరం కావడంతో ఆదివారం నుండే చికెన్ ధరలకు అమాంతంగా రెక్కలు వచ్చి 200 రూపాయల వరకు పెరిగింది. 10 రోజుల వ్యవధిలోనే కనివిని ఎరుగని రీతిలో డబల్‌కు మించి పెరగడంతో మాంసపు ప్రియులు బెంబేలు ఎత్తుతున్నారు. గడిచిన 50 రోజులుగా చికెన్ ధర భారీగా తగ్గగా ఒక్క సారిగా ధరలు పెరగడంతో మాంసపు ప్రియులు కరెంటు షాక్ కొట్టిన కాకిలా భయపడుతున్నారు.

## ఎం.హెచ్.ఎస్ ఫౌండేషన్ నూతన కాలమానం ఆవిష్కరణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ జిల్లాఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో నూతన కాలమానాన్ని ఆవిష్కరించి ఎం. హెచ్.ఎస్ ఫైండేషన్ సేవలు అభినందనీయం అన్నారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర కాలమానంను ఆదివారం జనసేన పార్టీ జిల్లా నాయకులు మత్తి వెంకటేశ్వరరావు నివాసం వద్ద ఆవిష్కరించారు. నూతన కాలమానాన్ని ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నేతలు మాట్లాడుతూ మత్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎం. హెచ్.ఎస్ ఫౌండేషన్ పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాటితో పాటే ప్రతి సంవత్సరం నూతన కాలమానం ఆవిష్కరించడం సంతోషం అన్నారు. రానున్న రోజుల్లో ఎం. హెచ్.ఎస్ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి లంకె యుగంధర్ రావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, పార్టీ జిల్లా సంయుక్త క్యాదర్శి ఉస్మాన్ షరీఫ్, అవనిగడ్డ పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు, పార్టీ సీనియర్ నేతలు బచ్చు వెంకటనాథ్, చెన్నగిరి సత్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు బచ్చు శ్రీహరి, భోగిరెడ్డి నాగేశ్వరరావు, మత్తి సుబ్రహ్మణ్యం, జనసైనికులు, ఆళ్ళమళ్ళ చందుబాబు పాల్గొన్నారు.

## తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ మేనిఫెస్టో విడుదల



**నందిగామ, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :** తెలుగు రాజాధికార సమితి పార్టీ ు నందిగామ నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జైభీమ్ శ్రీనివాస్ యొక్క మేనిఫెస్టో రిలీజ్ ను ఆదివారం విడుదల చేశారు. జై భీమ్ శ్రీనివాస్ గెలిచిన వెంటనే అమలుపరిచే మేనిఫెస్టో వివరాలు వచ్చేసి నియోజకవర్గ ప్రజల వాహనాలకు టోల్గేట్ వద్ద డబ్బులు వసూలు లేకుండా ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలానికి ఒక అంబులెన్స్,సొంత నిధులతో ఏర్పాటు, నియోజవర్గంలో ఢిల్లీ స్థాయిలో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు,నియోజకవర్గంలో ఢిల్లీ స్థాయిలో నిరుద్యోగులకు సివిల్స్, గ్రూప్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు, నియోజవర్గంలో ప్రజలకు చదువు వైద్యం, ఉద్యోగాల నిమిత్తం సహాయ సహకారాలు అందించే ఏర్పాటు నియోజకవర్గంలో మహిళలకు ఉపయోగపడే విధంగా రోజుకు 1000 రూపాయలు సంపాదించుకునే ఇండస్ట్రీ ఏర్పాటు, సుబాబుల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు పెద్దపీట వేస్తున్నది తెలుగుదేశం మాత్రమే




### మహిళల అభ్యున్నతే తెలుగుదేశం విజయం

### మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా అధ్యక్షురాలు, తలసిల స్వర్ణలత అధ్యక్షతన తెలుగు మహిళలు సమావేశం నిర్వహించి, వచ్చే ఎన్నికలలో మహిళలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండేందుకు ప్రజల్లోకి విస్తృతంగా పర్యటించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ మహిళలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించి అండగా ఉన్నారని, ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు కూడా మహిళలకు పెద్దపీట వేస్తున్నారు అన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి మహిళా కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది అన్నారు. వైసిపి పాలకులు మహిళ లని కూడా చూడకుండా తెలుగు మహిళలపై జిల్లాలో అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా మూడు ఫ్రీ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఇంటింటికి మహిళలు ఇబ్బంది పడకూడదని మంచినీటి కుళాయి కనెక్షన్, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఉపకార వేతనాలు మొదలైన పథకాలన్నీ చంద్రబాబు మహిళలను దృష్టిలో పెట్టుకుని పెట్టే పథకాలు అన్నారు. మహిళల అభ్యున్నతి, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అన్నారు. వచ్చే ఎన్నికలలో మహిళలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ కృష్ణా జిల్లా అధ్యక్షురాలు, తలసిల స్వర్ణలత మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మద్యపాన నిషేధం చేస్తానని నమ్మించి మహిళల ఓట్లు వేయించుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత కల్తీ బ్రాండ్లతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు తాళిబొట్లు తెంచుతోందని మండిపడ్డారు. చంద్రబాబు గెలుపే లక్ష్యంగా తెలుగు మహిళలు ముందుకు వెళ్లాలి అన్నారు. జనవరి నెల నుంచి ప్రతి నియోజకవర్గంలోనూ మహిళా కమిటీని పటిష్టపరిచే విధంగా గ్రామాలలో సమావేశాలు నిర్వహిస్తూ, మహిళలను చైతన్య పరుస్తామన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే తెలుగు మహిళల లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం లో కృష్ణా జిల్లా మహిళ ముఖ్య నాయకులంత పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గ్రామ దేవత శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు



**పెడన, మేజర్ న్యూస్ :** పెడన పట్టణ ప్రజల ఇలవేల్పు గ్రామ దేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరు గుతున్నాయి. నేటికీ ఈ అమ్మవారి జాతర మహోత్సవాలు ఏడవ రోజుకు చేరుకుంటాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి తిక్కిశెట్టి వీర వెంకట మో హన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల నుండి భారీగా భక్తులు అమ్మవారి దర్శనార్థమై తరలి వచ్చారని పేర్కొన్నారు. మొక్కుబడులు ఉన్నవారు అమ్మవారికి సిడిబండ్లను కట్టి మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో డప్పు కళాకారుల వినూత్న కార్యక్రమాల తో మొక్కుబడులు తీర్చుకుంటున్నారని పేర్కొన్నారు. తెల్లవారుజామునుండే మహిళలు అమ్మవారి దర్శనార్థమై బారులు తీరారని తెలిపారు. పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజారి కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. దీంతో ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో ఆయనకు ప్రత్యేక ఆహ్వానం పలికామని చెప్పారు ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి పాలకమండలి సభ్యులు ఉన్నారు.



## సామాజిక, న్యాయపరంగా ప్రజలకు న్యాయవాదులు తోడ్పాటు అందజేయాలి

**గుడివాడ, మేజర్ న్యూస్:** సామాజిక, న్యాయపరంగా ప్రజలకు న్యాయవాదులు తోడ్పాటు అందజేయాలని మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ సూచించారు. ఇండియన్ లాయర్స్ అసోషియేషన్ క్యాలెండర్ 2024ను మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ కృష్ణా జిల్లా గుడివాడలోని తన స్వగృహంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాదులు తమ వృత్తితో పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విద్యా, వైద్య రంగాల్లో ఉద్యోగ, జీవనోపాధి కల్పించే అంశాలపై కార్యక్రమాలు చేపట్టి యువతను తీర్చిదిద్దాలన్నారు. యువతకు ఆదర్శప్రాయంగా ఉండటం తో పాటు సామాజిక, న్యాయపరంగా ప్రజలకు తోడ్పాటు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షులు జి. శాంతకుమార్, హైకోర్టు న్యాయవాదులు, ఐఎల్ఎ రాష్ట్ర సభ్యులు గుంటి సురేష్ బాబు, ఎన్టీఆర్ జిల్లా ఐఎల్ఎ అధ్యక్షులు డేవిడ్ రాజు, అసోసియేషన్ సభ్యులు అనుమల సుబ్రహ్మనేశ్వరరావు, కంచర్ల కోటేశ్వరరావు, జాల సంజీవ్, మాణిక్యారావు, రవికుమార్, మచిలీపట్నం, ఉయ్యూరు, మైలవరం నుంచి పలువుల న్యాయవాదులు పాల్గొన్నారు.

## పెడన నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** 2024 నూతన సంవత్సరం సందర్భంగా పెడన నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి జోగి రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం 2024 కొత్త ఆశలతో, కొత్త ఆశయాలతో, సరికొత్త ఆలోచనలతో ప్రతి ఒక్కరు సంతోషకరమైన జీవితాన్ని గడపాలని మంత్రి ఆకాంక్షించారు. నూతన సంవత్సర పురస్కరించుకొని తనను కలవటానికి వచ్చేవారు పూలదండలు, బొకేలు, శాలువాలు వంటివి కాకుండా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, పెన్నులు, పెన్సిల్లు వంటివి తెచ్చిన యెడల తాను ఎంతో సంతోషిస్తానని మంత్రి పేర్కన్నారు.

## దేవుడి ఆశీస్సులు, ప్రజల దీవెనలు సీఎం జగన్‌కు ఉండాలి



**గన్నవరం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :** కొత్త ఆశలు, ఆకాంక్షలతో 2024వ సంవత్సరంలో అడుగు పెడుతున్న గన్నవరం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరమంతా తన పై చూపిన విశేషమైన ప్రేమాభిమానాలు, ఆదరణకు ప్రజానీకానికి ప్రత్యే క కృతజ్ఞతలు తెలియజేసారు. సీఎం జగన్ నా యకత్వంలోని వైసిపి ప్రభుత్వం అనేక అంశాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, దేశంలోనే అగ్రగామిగా నిల వడం గర్వకారణమని అన్నారు. సీఎం జగన్ సారథ్యంలో రాష్ట్ర ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆయనకు ప్రజల దీవెనలు మెండుగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## ప్రజలందరికీ శుభాకాంక్షలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం సంద ర్భంగా ప్రజలందరికీ మాజీ మంత్రి, మచిలీపట్నం శాసన సభ్యులు, కృష్ణా జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని నాని శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం సాయంత్రం అయిన న్యూ ఇయర్ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు కోవిడ్, జె వన్ వేరియంట్ కు తగిన జాగ్రత్తలు పాటించి నూతన, ఆరోగ్యకర న్యూ ఇయర్ వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవాలని, 2024 సంవత్సరంలో జిల్లా ప్రజలందరికీ శుభాలు జరగాలని, సుఖ సంతోషాలు వెల్లి విరియాలని మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకొంటున్నట్లు తెలిపారు.

## ప్రజల జీవితాలలో ఆనందం వెల్లివిరియాలి

### అభివృద్ధి సంక్షేమం లో జిల్లా అగ్రగామిగా నిలవాలి

### జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు



**విజయవాడ మేజర్ న్యూస్ :** గతం కంటే మిన్నగా 2024 నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆనందమయ జీవితం గడపాలని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు ప్రజలకు నూతన అధికారులకు ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. విద్య, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో మరింత పురోగతి సాధించేలా జిల్లా యంత్రాంగం మరింత నిబద్ధతతో ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తుం దన్నారు. వ్యవసాయదారులు, రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆర్థికంగా బలపడేందుకు ఈ కొత్త ఏడాది పునాది కావాలన్నారు. విద్యార్థులు గొప్ప ఫలితాలు సాధించాలన్నారు. జిల్లా అభివృద్ధి కోసం బాధ్యతలు నిర్వర్తిస్తున్న వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు ఈ నూతన సంవత్సరంలో ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు... పాడిపంటలతో... మరింత సమృద్ధిగా జిల్లా ప్రజలు సంతృప్త స్థాయి జీవితం గడపాలన్నారు. గణనీయమైన స్థాయిలో సంక్షేమ ఫలాలు అందరికీ లభించాలన్నారు. ఉపాధి రంగం ఏడాది మరింత బలపడాలని ఆకాంక్షించారు.

### కృష్ణాజిల్లా ప్రజానీకానికి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నూతన ఆంగ్ల సంవత్సరం 2024ను పురస్కరించుకుని కృష్ణా జిల్లా ప్రజలందరికి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కోవిడ్ జాగ్రత్తలు విధిగా పాటిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆరోగ్యకర వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని కలెక్టర్ కోరారు.

### 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర రాష్ట్ర ప్రజలకు మచిలీపట్నం ప్రజలకు & తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, ఈ నూతన సంవత్సరం లో ప్రతి ఒక్కరి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ సంతోషకర జీవితం పొందాలని 2024లో ఏర్పడే కొత్త ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశిస్తున్నానన్నారు. 2024 లో ఏర్పడే నూతన ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలందరూ మద్దతు తెలిపి రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనికోరుతున్నాను అని అన్నారు.

### అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్:** విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ నాని మాట్లాడుతూ, ప్రజలకు, పార్టీ కార్యకర్తలు, నాయకులుకు, ప్రజాప్రతినిధులకు,అధికారులకు, కర్షకులకు,కార్మికులకు,ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలవారికి, అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

### అందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు.



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ముందస్తుగా ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు మైలవరంలోని శాసనసభ్యుని కార్యాలయం నుంచి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారునూతన ఆంగ్ల సంవత్సరం మన అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని మనసారా కోరుకుంటూ మీకూ మీ కుటుంబ సభ్యులకు “నూతన సంవత్సర” శుభాకాంక్షలు తెలిపారు.ఏపీ రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన ఉజ్వల భవిష్యత్ కోసం సీఎం జగనన్న ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం జగనన్న నూరుశాతం సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా పథకాలు ఆపలేదన్నారు. తమది పేదల ప్రభుత్వం అన్నారు.

## తెలుగుదేశం పార్టీ లో చేరిన వైకాపా నాయకులు



పొన్నూరు మేజర్ న్యూస్ : చేబ్రోలు మండలంలోని కొత్త రెడ్డిపాలెం గ్రామనికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన ముప్పూరి శ్రీనివాస్ అతని మిత్ర బృందంఆదివారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సమక్షంలో చేబ్రోలు మండలం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. ముప్పూరి శ్రీనివాస్, గొడుగుముడి సురేష్, ముప్పూరి రామాంజ నేయులు, ముప్పూరి వెంకటేశ్వర్లు, పల్లా ఆనంద్, బొమ్మిశెట్టి కొండ, మాదాల రాజులతోపాటు 18 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ ఆగడాలను తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు నచ్చి తమ పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు . రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు : ఎమ్మెల్యే శ్రీదేవి



తుళ్లూరు మేజర్ న్యూస్ : తాడికొండ నియోజకవర్గ ప్రజలకు తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలుగాలని ఎమ్మెల్యే శ్రీదేవి కోరారు ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ. నూతన సంవత్సరంలో ప్రజలు ఆకాంక్షిస్తున్న ప్రభుత్వం ఏర్పడి, ప్రజలకు సేవ చేసే శక్తి దేవుడు తనకు ప్రసాదించాలని ఎమ్మెల్యే శ్రీదేవి ఆకాంక్షించారు.

## అంగన్వాడీలకు అమరావతి జెఏసి మద్దతు




తుళ్లూరు మేజర్ న్యూస్ : అంగన్వాడి కార్యకర్తలు,సహాయకులు చేస్తున్న సమ్మెకు అమరావతి జేఏసీ నాయకులు పువ్వాడ సుధాకరరావు, అమరావతి బహుజన ఐకాస కన్వీనర్ పోతుల బాలకోటయ్య ఆదివారం మద్దతు తెలిపారు. స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు, సహాయకుల వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర రావు, పోతుల బాల కోటయ్య మాట్లాడుతూ, అమరావతి ఉద్యమానికి అండగా ఉన్న అంగన్వాడీలకు అమరావతి జెఏసి, బహుజన ఐకాసా మద్దతుగా ఉంటాయని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమరావతి ఉద్యమంపై వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరినే అంగన్వాడీల సమ్మె పట్ల ప్రదర్శిస్తోందని అన్నారు. 1475 రోజులుగా రాజధాని రైతులు,మహిళలు ఉద్యమం చేస్తుంటే జగన్ మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా చర్చించలేదని అన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి కారణంగానే అంగన్వాడీలు గత్యంతరం లేక ఉద్యమ బాట పట్టాల్సి వచ్చింద న్నారు. 20 రోజులుగా సమ్మె జరుగుతుంటే చర్చించి పరిష్కరించాలనే ఇంగితం ప్రభుత్వానికి లేదా..అని నిలదీశారు. అంగన్వాడీలతో కలిసి ప్రత్యక్ష పోరాటానికైనా తాము సిద్ధమని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు, ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష,కార్యదర్శి స్వర్ణ లత, కరిమూన్, అన్నామణి,రజనీ,రైతు కంచర్ల గాంధీ పాల్గొన్నారు.

## డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి ఓపెన్ వాలీబాల్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన బాపట్ల టీం




పొన్నూరు మేజర్ న్యూస్ : గత మూడు రోజులుగా పొన్నూరు పట్టణంలో జరుగుతున్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి ఓపెన్ వాలీబాల్ పోటీలలో బాపట్ల జిల్లా బాపట్ల టీం ప్రథమ బహుమతి సాధించి తమ సత్తా చాటింది. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి ఓపెన్ వాలీబాల్ పోటీలు ఈనెల 28న అంగరంగ వైభవంగా ప్రారంభమై అట్టహాసంగా ఆదివారం ముగిశాయి .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థా యి ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్. పోటీలు 23వ వార్డులో కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో గత 3 రోజుల క్రితం రాష్ట్ర స్థాయి ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభమ వగా రాష్ట్ర నలుమూలల నుండి ఈ టోర్నమెం ట్లో పాల్గొన్న జట్లు అత్యుత్తమ ప్రద ర్శన కనబరిచాయి. టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదు జట్లకు నిర్వాహకులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి బాపట్ల జిల్లా బాపట్ల వారు సొంతం చేసుకోగా రెండో బహుమతి కడప మూడో బహుమతి పాండిచ్చేరి నాలుగో బహుమతి పొన్నూరు అయిదవ బహుమతి బాపట్ల జిల్లా బేతపూడి వారు సొంతం చేసుకున్నారు. అత్యుత్తమ ప్రదర్శన ఘనపరిచిన ఐదు జట్లకు నిర్వాహకులు బహుమతులు ప్రధానం చేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు కంచర్ల సతీష్ గెలుపొందిన టీములను అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈదులముడి సీతయ్య, కిరణ్ గోవింద్ మాస్టర్, కన్ని, చెంచయ్య, జి. నాని ,గోవా తోటి సతీష్, వాసు, మల్ల కిరణ్, పాత పొన్నూరు అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చీకట్లు పోవాలి ...వెలుగులు రావాలి



తుళ్లూరు మేజర్ న్యూస్ : 2023 వరకు ఆంధ్ర రాష్ట్రాన్ని కమ్ముకున్న చీకట్లు తొలగాలని, 2024 నూతన సంవత్సరంలో రాష్ట్రంలో వెలుగులు రావాలని పలువురు రాజధాని ఉద్యమ నాయకులు ఉద్ఘాటించారు. ఆదివారం గుంటూరు జిల్లా తుళ్ళూరు రైతు దీక్షా శిబిరంలో అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య రూపొందించిన ప్రజాయుద్ధం క్యాలెండర్ను బాల బాలికలు ఆవిష్కరించారు. అమరావతి రాజధాని పరిరక్షణ సమితి నాయకులు బెల్లంకొండ నరసింహా రావు అధ్యక్షతన జరిగిన సభలో బాలకోటయ్య మాట్లాడుతూ 55 నెలల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని, అన్ని సామాజిక వర్గాలు రోడ్లపై కొచ్చారని చెప్పారు. ప్రజా రాజధాని అమరావతి విధ్వంసంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధ్వంసం కూడా మొదలైందన్నారు. మూడు రాజధానుల మూర?పు పట్టుదల కారణంగానే వైసిపి పార్టీలో ముసలం పుట్టిందని, వైసీపీ ఎమ్మెల్యేలు కూడా పార్టీలో నుంచి వెళ్ళిపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేకతను సమర్థవంతంగా వినియోగించుకొని, ప్రతిపక్ష పార్టీలు పోరాడాలని, వారి పోరాటంలో ఉద్యమ శక్తులను గౌరవించి, అసెంబ్లీకి పంపాలని బాలకోటయ్య విజ్ఞప్తి చేశారు. పారిశ్రామిక వేత్త వెలగపూడి గోపాల కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తాను అమరావతికి మద్దతు పలికానని బిజెపి సస్పెండ్ చేసిందని, ఆ తర్వాత బిజెపి అమరావతికి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. రాజధాని రైతుల పోరాటం తెలుగు నేల మరువలేదని, మహిళలు పడ్డ కష్టాలు వర్ణనాతీతం అన్నారు. అమరావతి ఉద్యమంలో బలమైన గొంతుక గా గుర్తింపు పొందిన బాలకోటయ్యను అసెంబ్లీకి పంపాల్సిన అవసరం రాజకీయ ప్రతిపక్ష పార్టీలపై ఉందని మహిళల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అమరావతి రాజధాని ఐక్య కార్యచరణ కమిటీ కన్వీనర్ పువ్వాడ సుధాకర రావు మాట్లాడుతూ రాజధాని ఉద్యమం ఇంతటితో ఆగలేదని, రేపటి నుంచి భవిష్యత్ కార్యాచరణతో ముందుకు వెళుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో అమరావతి సత్తా చూపిస్తామని చెప్పారు. నవతరం పార్టీ అధ్యక్షులు రావుల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సుదీర్ఘమైన రాజధాని ఉద్యమం గిన్నిస్ బుక్ లో ఎక్కుతుందో , లేదో తెలియదు కానీ, తెలుగు నేల చరిత్ర లో ఎక్కిందన్నారు. రాజధాని రైతు లకు ఇంటా, బయ టా, ఖండాం తరాలలో కూడా మద్దతు వచ్చిందన్న విషయాన్ని గుర్తు చేశారు. జనసేన పార్టీ నాయకులు యర్రగోపు నాగరాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మొదటి నుంచి అమ రావతికి అండగా ఉన్నారన్నారు. రిటైర్డ్ బిఎ స్ఎ న్ఎల్ ఆఫీసర్ వేములపల్లి విఠల్ మాట్లాడు తూ వైసీపీకి మరో మారు అధికారమిస్తే, రాష్ట్రం అంధ కారంలోకి వెళ్తుందని, తెలుగు రాష్ట్రాన్ని కాపాడు కోలేని దుస్థితి వస్తుందని హెచ్చరించారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. రైతు సమాఖ్య నాయకులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ లోనూ అమరావతిని కాపాడుకునేందుకు రైతులు ఉద్యమించాల్సి ఉందన్నారు. సభలో ఆకుల ఉమా మహేశ్వరరావు, నార్ల రాజేష్, అప్పారావు, గోవింబి దమ్మ తదితరులు ప్రసంగించారు. నూతన సంవ త్సర క్యాలెండర్ను నేటి బాలలే రేపటి పౌరులం టూ గీర్వాణి, యోగేష్ పలువురు బాలలతో ఆవిష్కరింప చేశారు.

## సావిత్రిబాయి పూలే ప్రతిభా పురస్కారానికి ఎంపికైన ఉపాధ్యాయురాలు రమాశంకరి



దుగ్గిరాల, మేజర్ న్యూస్: భారతదేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే ప్రతిభా పురస్కారానికి ఉపాధ్యాయురాలు వి. రమాశంకరి ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభా పురస్కారాన్ని బుధవారం మూడో తేదీన కె.వి.ఆర్ మరియు విజయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎమ్మెల్సీ కె. ఎస్ .లక్ష్మణరావు కె.వి.ఆర్ మరియు జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి కె. అలీన్ చేతులమీదుగా అందు. కోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి.డి.ఎఫ్ .మాజీ ఫ్లోర్ లీడర్ ఎక్స్ ఎమ్మెల్సీ వి. బాలసుబ్రమణ్యం, పూ లే అంబేద్కర్ ట్రస్ట్ కార్యదర్శి వి. శ్రీనివాసరావు ,యు.టి.ఎఫ్ .రాష్ట్ర కమిటీ సహాధ్యక్షురాలు ఏ. ఎన్ .కుసుమకుమారి, కె.వి.ఆర్ మరియు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎం.క్యూరీలు పాల్గొంటారని తెలిపారు. దొడ్డ దేవరపాడు బీసీ స్కూలులో ఎస్జీటీగా పనిచేస్తున్న వి. రమా శంకరి సావిత్రిబాయి పూలే ప్రతి పురస్కారానికి ఎంపికైనందుకు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు..

## క్రీడాకారులకు క్రీడా పరికరాలను అందజేసిన దోస్త్ మరియు తెలుగుదేశం పార్టీ



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల బంగ్లా మైదానంలో లోని క్రీడా ప్రాంగణంలో ఆదివారం గ్రామ క్రీడాకారులకు దోస్త్ మరియు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడల్లో మంగళగిరి పట్టణంలో జరుగుతున్న పోటీల లో విజేతలుగా నిలవాలని ఆశిస్తూ క్రీడాకారులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. క్రికెట్, వాలీబాల్, షటిల్ కు సంబంధించిన పరికరాలను యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా దోస్త్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆటల పోటీల్లో ప్రథమ బహుమతిని తీసుకురావాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట రావు, వల్లూరు నరసింహారావు, గద్దె వాసు, పి .హర్ష ,కాకా బాబు, అం చా శ్రీను, ఎద్దు ప్రసాద్, జంపాల నరేంద్ర, దేవరపల్లి చంటి, చిరంజీవి, సాయి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.